నేటి దినపత్రిక
సూర్య
మంగళవారం
12 మార్చి
2024
పేజీలు 8
అమరావతి
గుంటూరు, కృష్ణా

# 'లక్ పతి దీదీ'ని సద్వినియోగించుకోవాలి



ఎన్‌హెచ్‌జీ పథక సభ్యులతో చర్చ గోష్టిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** భారత ప్రధాని నరేంద్ర మోది సోమవారం దేశంలోని ఎస్‌హెచ్‌జి సభ్యులతో ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం ద్వారా చర్చ గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మిగతా 2లో...





## ముస్లీంల ఆత్మగౌరవం

# జగనన్న

- ఏ సమస్య ఉన్నా పరిష్కారానికి నేనున్నా
- పశ్చిమలో మసీదుల అభివృద్ధి బాధ్యత నాది
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
- షాదిఖానాలో ఇస్లామిక్ కౌన్సిల్ సెంటర్ భవనం ప్రారంభం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గొప్ప పరిపాలనను అందించడం ద్వారా ముస్లీం సోదరుల ఆత్మ గౌరవానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతీకగా నిలిచారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు షాదీఖానాలో రూ. 1.81కోట్ల నిధులతో నిర్మించిన ఇస్లామిక్ కౌన్సిల్ 2 లో



# నేటి నుంచి రంజాన్ నెల ప్రారంభం

కఠోర ఉపవాస దీక్షలకు సిద్ధమైన ముస్లీంలు

విద్యుత్ దీపాలతో కళకళలాడుతున్న మసీదులు

పేదవారికి సహాయం చేయడమే అసలైన రంజాన్

చివరి రోజు ఈద్-ఉల్-ఫితర్

వివరాలు 3లో...

## సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో..

# సెక్టార్ అధికారులే కీలకం

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి - సెక్టార్ అధికారులకు శిక్షణ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారి పాత్ర కీలకం అని, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సెక్టార్ అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రీపోల్, పోల్ డే, పోస్ట్ పోల్ లో సెక్టార్ అధికారుల రోల్ మరియు బాధ్యతలపై అందించిన మిగతా 2లో



సాకారమైన జగ్గయ్యపేట

# ప్రజల చిరకాల కోరిక

ఘనంగా హైవే బస్టాండ్ ప్రారంభోత్సవం

ప్రభుత్వవిప్ సామినేని కృషితో హైవే బస్టాండ్ కల సాకారం

హైవే బస్టాండ్ ఏర్పాటుతో తొలగనున్న ప్రజల ఇబ్బందులు

వివరాలు 2 లో



# జీజీహెచ్‌కు అత్యాధునిక అంబులెన్సులు

- ఆసుపత్రిలో పటిష్టంగా అత్యవసర వైద్య సేవల వ్యవస్థ
- విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని)

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 11, మేజర్ న్యూస్ :** జీజీహెచ్‌కు రెండు అత్యాధునిక లైఫ్ సపోర్ట్ అంబులెన్సులు అందుబాటులోకి రావడంతో రోగుల ప్రాణాలను రక్షించేందుకు అవసరమైన వైద్య సేవలను సకాలంలో అందించేందుకు వీలవుతుందని విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. సోమవారం విజయవాడలోని న్యూ జీజీహెచ్‌లో రూ. 55 లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులతో సమకూర్చిన రెండు అత్యాధునిక 2

(మొదటిపేజీ తరువాయి)

### సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో

## సెక్టార్ అధికారులే కీలకం

హ్యాండ్ బుక్ ను పూర్తిగా చదివి అవగాహన కలిగి ఉండాలన్నారు. వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన సాధరణ సౌకర్యాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, రూట్ మ్యాప్ ను పరిశీలించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలోని ఓటర్లు, అక్కడి పరిస్థితులు, గతంలోను, ప్రస్తుతము జరిగిన సంఘటనల వివరాలను పరిగణలోకి తీసుకొని పోలీస్ అధికారులను సమన్వయం చేసుకొని సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నివేదిక అందించాలన్నారు. ఈవీఎం ల వినియోగం గురించి పూర్తిగా శిక్షణ పొందాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనప్పటి నుంచి ఎన్ఫోర్స్మెంట్ టీంలను సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాల్సి ఉంటుందన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు సెక్టార్ అధికారులు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు ప్రణాళిక ప్రకారం అమలు చేయలన్నారు.

సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో అవసరమైన సాధరణ సౌకర్యాలను సెక్టార్ అధికారులు స్వయంగా పరిశీలించి నిర్దేశిత ఫార్మేట్ లో వివరాలను వెంటనే అందించాలన్నారు. ఈవీఎంల కమీషనింగ్, హ్యాండ్లింగ్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీ కుమారి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మీ, ఆర్డీవో శ్రీకర్, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) కె స్వాతి, ఏఈఆర్వోలు, సెక్టార్ అధికారులుగా నియమించిన అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

### జీజీహెచ్‌కు అత్యాధునిక అంబులెన్సులు



అంబులెన్సులను ఎంపీ కేశినేని నాని.. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ జీజీహెచ్‌కు ఉన్న అంబులెన్సుల అవసరాన్ని జిల్లా కలెక్టర్ తన దృష్టికి తీసుకొచ్చిన వెంటనే రూ. 70 లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. జీజీహెచ్ నుంచి అత్యంత నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రణాళికాయుతంగా చర్యలు చేపట్టడం జరిగిందని.. అత్యవసర వైద్య సేవల వ్యవస్థను కూడా బలోపేతం చేసినట్లు వివరించారు. అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ అంబులెన్సులో అత్యాధునిక పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందని.. వెంటిలేటర్, డీఫిబ్రిలేటర్, సక్షన్ యూనిట్, ఆక్సిజన్ సప్లై యూనిట్ తదితరాలు ఉంటాయన్నారు. అత్యాధునిక అంబులెన్సుల వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని లైఫ్ సపోర్ట్‌తో ఆసుపత్రికి సత్వరం తరలించేందుకు వీలవుతుందని.. విలువైన ప్రాణాలను కాపాడేందుకు అవకాశముంటుందని ఎంపీ కేశినేని నాని పేర్కొన్నారు.

**జీజీహెచ్‌లో నాణ్యమైన వైద్య సేవలు : ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్**

విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నేతృత్వంలో వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు పేర్కొన్నారు. పొరుగు జిల్లాల నుంచి కూడా విజయవాడ జీజీహెచ్‌కు వైద్య సేవల కోసం వస్తున్నారని.. ప్రైవేటుకు దీటుగా ఇక్కడ సేవలు అందుతున్నాయన్నారు. గుండెకు సంబంధించిన వైద్య సేవలతో పాటు సూపర్ స్పెషాలిటీ సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.

**ఆనందంగా ఉంది : కలెక్టర్ ఎస్.డిల్లీరావు**

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసినందుకు ఎంపీ కేశినేని నానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అంబులెన్సులతో పాటు జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు ఎంపీ ల్యాడ్స్ నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సురక్షిత మంచినీటిని అందించేందుకు కూడా ఆయన కృషిచేశారన్నారు. రూ. 70 లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధుల్లో రూ. 55 లక్షలతో సమకూర్చిన రెండు అత్యాధునిక అంబులెన్సులను సోమవారం ప్రారంభించడం ఆనందంగా ఉందని.. మిగిలిన రూ. 15 లక్షలను కూడా అంబులెన్సుల వ్యవస్థను బలోపేతం చేసేందుకే ఉపయోగించడం జరుగుతుదని.. త్వరలో మెరుగైన సేవలు అందించేందుకు మరో రెండు అంబులెన్సులు కూడా అందుబాటులోకి రానున్నాయని కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బి.ప్రవల్లిక, సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. కె.సుధాకర్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. డి.వెంకటేష్, అడిషనల్ డీఎంఈ డా. సూర్య శ్రీ, సీఎస్ఆర్ఎంవో డా. పి.పద్మావతి, డిప్యూటీ సీఎస్ఆర్ఎంవోలు డా. యు.శోభ, సూర్యమంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ‘లక్ పతి దీదీ’ని సద్వినియోగించుకోవాలి

**(మొదటిపేజీ తరువాయి)**

ఎం.వేణుగోపాల్ రెడ్డి, డిఆర్‌డిఏ పిడి హరిహరనాథ్, ఎస్‌హెచ్‌జి సభ్యులు కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరం నుండి ప్రత్యేక్ష ప్రసార కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమం అనంతరం 876 స్వయం సహాయక సంఘాల లఖ్ పతి దీదీ లకు 79 కోట్ల యాబై మూడు లక్షల రూపాయల బ్యాంకు రుణాల చెక్కును ఎస్‌హెచ్‌జి సభ్యులకు అందించడం జరిగింది. అలాగే వార్షిక ఆదాయం లక్షకు పైగా ఉన్న వారికి అభినందన సర్టిఫికేట్లను ఇవ్వడం జరిగింది.

**లఖ్ పతి దీదీ పథకం వివరాలు**

కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లోనూ ఈ లఖపతి దిది కార్యక్రమాము ని అమలు చేస్తున్నారు. ఇది 23 డిసెంబర్ 2023న ప్రారంభించబడింది. లక్షపతి దీదీ యోజన ప్రారంభించడం ముఖ్యమైన లక్ష్యం ఏమిటంటే, దేశంలో చాలా మంది మహిళలు ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందినవారు.. అలాంటి మహిళల ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా అధికారులు వడ్డీ లేకుండా రూ.5 లక్షల రుణం అందజేస్తారు. ఈ విధంగా, ఈ పథకం మహిళలు తమ వ్యాపారాలను ప్రారంభించడానికి, ఆర్థికస్థితిని మెరుగుపరుచుకోవడానికి సహాయపడుతుంది.

**లఖ్ పతి దీదీ పథకం అమలు**

గ్రామీణాభివృద్ధి శాఖ రాష్ట్రంలో లక్షపతి దీదీ పథకాన్ని అమలు చేస్తోంది. అర్హత ఉన్న మహిళలకు, ముఖ్యంగా తక్కువ ఆదాయం ఉన్నవారికి ఈ పథకం కింద రుణాలు అందించడానికి ఆయా ప్రాంతాల్లో క్యాంపులు ఏర్పాటు చేసి, ఎంపిక చేస్తారు. ఈ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి ఋణం అందిస్తారు. ఇలా లఖపతి దీదీ యోజన మహిళల ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుంది. వాణిజ్య వ్యాపారాల్లోకి అడుగు పెట్టడానికి సిద్ధంగా ఉన్న మహిళలకు భరోసా ఇచ్చి, ఆయా రంగాల్లో శిక్షణకూడా అందిస్తారు.

**అర్హత:** లఖపతి దీదీ యోజన కోసం దరఖాస్తు చేసుకోవడానికి, ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి అర్హులు కావడానికి స్వయం-సహాయ సమూహాలతో తప్పనిసరిగా అయి ఉండాలి. మహిళా సాధికారత కోసం ఈ పథకం ప్రారంభించబడినందున, మహిళలు మాత్రమే దీనికి అర్హులు.

**లఖ్ పతి దీదీ యోజన ప్రయోజనాలు**

లఖపతి దీదీ పథకం కింద, అర్హులైన మహిళలకు ఆర్థిక సహాయం చేయును. దీని ద్వారా దేశంలోని 11.24 లక్షల మంది మహిళలు లబ్ధి పొందుతున్నారు. ప్రభుత్వం ఈ పథకం కింద మహిళలకు ఆర్థిక సహాయంతో పాటు, లఖపతి దీదీ పథకం అందించే వివిధ ప్రయోజనాలు ఉన్నాయి. ఎల్ఈడీ బల్బుల తయారీ, ప్లంబింగ్, డ్రోన్‌ల మరమ్మతులు, ఇతర పనులలో శిక్షణ ఇస్తారు. ఇలా లఖపతి దీదీ పథకం ద్వారా మహిళలు సంపాదించడానికి ఆర్థికంగా స్వతంత్రంగా ఉండేలా చేస్తుంది. ఈ యోజన ఇతర ప్రయోజనాలు ఆర్థిక అక్షరాస్యత వర్క్‌షాప్‌లు, క్రెడిట్ సౌకర్యాలు, వృత్తి శిక్షణ, బీమా కవరేజ్, ప్రతిభ అభివృద్ధి, ఆర్థిక ప్రోత్సాహకాలు, వర్చువల్ ద్రవ్య చేరిక, స్వీయ విశ్వాస నిర్మాణం, పని బోధన, సాధికారత మొదలైనవి ఉన్నాయి. ఇందులో గ్రామీణ బాలికలకు నగదు, విద్య, నైపుణ్యాలను అందించడం ద్వారా వారి కుటుంబాలకు, ఆ ప్రాంత ప్రజలకు సహాయం చేయడానికి ఒక మార్గాన్ని అందిస్తుంది.

# సాకారమైన జగ్గయ్యపేట ప్రజల చిరకాల కోరిక

**ఘనంగా హైవే బస్టాండ్ ప్రారంభోత్సవం**

**ప్రభుత్వవిప్ సామినేని కృషితో హైవే బస్టాండ్ కల సాకారం.**

**హైవే బస్టాండ్ ఏర్పాటుతో తొలగనున్న ప్రజల ఇబ్బందులు**



**జగ్గయ్యపేట, మార్చి 11, మేజర్ న్యూస్:** ఆటోనగర్ సమీపంలో కోటి రూపాయలతో నిర్మించిన హైవే బస్టాండ్ ను రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు, సామినేని ఉదయభాను, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ దశాబ్దాలుగా జగ్గయ్యపేట ప్రజల చిరకాల స్వప్నమైన హైవే బస్టాండ్ నిర్మాణం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో సాధ్యమైందని అన్నారు. కోటి రూపాయల వ్యయంతో ఆరు మాసాలలో హైవే బస్టాండు పూర్తిచేశామని అన్నారు. ఈ బస్టాండ్ పక్కనే ఎలక్ట్రికల్ చార్జింగ్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మరి కొద్ది రోజుల్లో ఆ పనులు కూడా పూర్తవుతాయన్నారు. పారిశ్రామికంగా రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న జగ్గయ్యపేట పట్టణంలో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. గతంలో హైదరాబాద్ తదితర సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఇక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని జగ్గయ్యపేట పట్టణం జాతీయ రహదారికి రెండు కిలోమీటర్ల లోపలికి ఉండటంతో హైదరాబాదు, తిరుపతి,విశాఖపట్నం తదితర బస్సులు పట్టణంలోని బస్టాండ్ కు రావడం లేదని అన్నారు. హైదరాబాద్ వెళ్లాలంటే ఇక్కడి ప్రజలు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న తెలంగాణలోని కోదాడ వెళ్లాల్సివస్తుందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని కోటి రూపాయల వ్యయంతో ఈ హైవే బస్టాండ్ నిర్మించడం జరిగిందన్నారు. దీంతో విజయవాడ - హైదరాబాదు వెళ్లే ప్రతి బస్సు ఇక్కడ ఆగనున్నాయని తెలిపారు. ఇకనుండి ప్రజలకు ఇబ్బందులు తప్పినట్లేనని అన్నారు. విజయవాడ ఆ పై ప్రాంతాల నుండి సుమారు 44 బస్సులు, హైదరాబాదు నుండి విజయవాడకు 55 బస్సులు 24 గంటలు హైవే బస్టాండ్ వద్ద ఆగనున్నాయని ఉదయభాను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఈడి గోపీనాథ్ రెడ్డి, ఆర్ ఎం దానం, ఆర్టిసి జోనల్ చైర్మన్ పిన్నెల్లి మహేష్, నెడ్ కాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, మున్సిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, రాష్ట్ర ఎస్టీ విభాగం సెక్రటరీ బద్దు నాయక్, పట్టణ వార్డు కౌన్సిలర్స్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, దేవస్థానం డైరెక్టర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్లీంల ఆత్మగౌరవం జగనన్న

**(మొదటిపేజీ తరువాయి)**

సెంటర్, లైబ్రరీ భవనాన్ని సోమవారం ప్రారంభించారు. కార్యక్రమానికి మంత్రి విడదల రజిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ద్వారానే ముస్లీంల అభ్యున్నతి సాధ్యమవుతుందని చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లీంలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించారని, దాని ద్వారా ఎంతో మంది ముస్లీం విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని ఈ రోజు పెద్ద పెద్ద ఉద్యోగాల్లో ఉన్నారని తెలిపారు. ముస్లీంల జీవితాల్లో వెలుగులు నింపిన సూరీడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని పేర్కొన్నారు. ఇప్పుడు ఆయన బాటలోనే ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముస్లీంలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. చంద్రబాబు హయాంలో ఇదే గుంటూరు నగరంలో ముస్లీం యువకులను దేశద్రోహులుగా చిత్రించి, అరెస్టు చేసి, జైళ్లలో పెట్టారని గుర్తు చేశారు. చంద్రబాబు ఇప్పుడు మళ్లీ తన నిజస్వరూపాన్ని బయటపెట్టుకుని బీజేపీతో పొత్తు కోసం వెంపర్లాడుతున్నారని దుయ్యబట్టారు. ముస్లీంలంతా ఈ విషయాన్ని గమనించి, వచ్చే ఎన్నికలలో చంద్రబాబు పార్టీని భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు.

**ముస్లీం సోదరులకు తోడుగా ఉంటా : మంత్రి**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని ముస్లీం సోదరులకు తాను అండగా ఉంటానని మంత్రి తెలిపారు. ఏ సమస్య ఉన్న పరిష్కరించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని చెప్పారు. చిలకలూరిపేటలో ముస్లీం సోదరుల సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశామన్నారు. ఆటోనగర్ నిర్మాణం విషయంలో ఉన్న సమస్యలను తాను పరిష్కరించానన్నారు. తన సొంత నిధులతో ఖబరస్తాన్‌ను సమకూర్చానని పేర్కొన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని మసీదుల మరమ్మతులకు తాను బాధ్యత తీసుకుంటానని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ జెండాను రెపరెపలాడించాల్సిన బాధ్యత మన ముస్లీం సోదరులదేని పేర్కొన్నారు.

**జగనన్న గెలిస్తేనే మంచి**

ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ ప్రతి సందర్భంలోనూ నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీలు అంటూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిరంతరం పాటుపడుతున్నారని తెలిపారు. ప్రతి ముస్లీం సోదరుడు ఈ విషయాన్ని గమనించాని చెప్పారు. ఓటు అనే బ్రహ్మాస్త్రాన్ని వాడి వచ్చే ఎన్నికల్లో టీడీపీకి బుద్ధి చెప్పాలన్నారు. మరో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ ముస్లీంలకు మొదటినుంచీ స్నేహహస్తం చాచి, వారి మేలు కోసం కృషిచేస్తున్నది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీయేనన్న సంగతిని గుర్తుంచుకోవాలని, ఎన్నికలప్పుడు ఎవరెన్న మాయమాటలు చెప్పినా నమ్మవద్దని విజ్ఞప్తిచేశారు.

**అందరికీ న్యాయం : ఎమ్మెల్యే మద్దాలి గిరి**

గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ కుల, మత, పార్టీ రహితంగా అన్ని కులాలు, మతాల్లో, పార్టీల్లో అర్హులైన పేదలందరికీ న్యాయం చేస్తున్నది వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌కు వ్యతిరేకంగా పెత్తందారీ పార్టీలన్నీ కూటమి కట్టాయని, వారికి వచ్చే ఎన్నికలలో గుణపాఠం చెప్పాలని కోరారు.

గుంటూరు నగర మేయర్ కావటి శివనాగ మనోహర నాయుడు మాట్లాడుతూ మంచి చేస్తున్న జగనన్న ప్రభుత్వానికి ముస్లీం సోదరులంతా అండగా ఉండాలని కోరారు. సమావేశంలో ఉలామా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ అబ్బాస్, షేక్ రోషన్, గౌరవాధ్యక్షుడు ముఫ్తీ అబ్దుల్ బాసిత్ ఖాసిం, ఉపాధ్యక్షుడు షేక్ బషీర్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహబూబ్ అహమ్మద్ పఠాన్, జాయింట్ సెక్రటరీ ఇషాక్ మొహమ్మద్, కోశాధికారి షేక్ ఇర్షాద్ అహ్మద్, పలువురు ముస్లీం మత పెద్దలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నాయకులు పాల్గొన్నారు.

# క్యాస్ట్రోల్ ఇండియా ఆధ్వర్యంలో 500 మంది ట్రక్ డ్రైవర్లకు శిక్షణ



విజయవాడ, మార్చి 11, మేజర్ న్యూస్ : భారతదేశపు ప్రధాన లూబ్రికెంట్ తయారీ సంస్థ అయిన క్యాస్ట్రోల్ ఇండియా లిమిటెడ్, 'క్యాస్ట్రోల్ సిఆర్బీ టర్బో మ్యాక్స్ ప్రగతి కి పాఠశాల' పేరుతో భారతీయ ట్రక్ డ్రైవర్లకు సాధికారత కల్పించే తదుపరి ప్రయత్నాన్ని ప్రారంభించింది. ఆంత్రప్రెన్యూరియల్ ఆసక్తిని పెంచడంతో పాటుగా భారతదేశం అంతటా 10,000 మందికి పైగా ట్రక్కర్లకు నైపుణ్యాన్ని పెంపొందించడం దీని లక్ష్యం. అందులో భాగంగా ట్రక్ డ్రైవర్ల వృత్తిపరమైన సామర్థ్యాలను పెంపొందించే కార్యక్రమాన్ని చేపట్టింది. రెండు రోజుల పాటు విజయవాడలో, 'క్యాస్ట్రో ల్ సిఆర్బీ టర్బోమ్యాక్స్ ప్రగతి కి పాఠశాల' ఆన్ గ్రౌండ్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇంటరాక్టివ్ నాలెడ్జ్ సెషన్ల ద్వారా 500 మందికి పైగా డ్రైవర్ల నైపుణ్యాలను పెంపొందించింది. విజయవాడలో జరిగిన ఆన్ సైట్ కార్యక్రమం నగరంలోని ట్రక్ డ్రైవర్ల కోసం అవగాహన వినోదాత్మక కార్యకలాపాలను కలిగి ఉంది. డ్రైవింగ్ భద్రత, ట్రక్ యాజమాన్యం, కొత్త సాంకేతికత, వ్యాపార లాభదా యకత అనే నాలుగు కీలక అంశాలలో ట్రక్కర్లకు నైపుణ్యాన్ని పెంచడానికి నాలెడ్జ్ సెషన్లు నిర్వహించబడ్డాయి. భారత ఆర్థిక వ్యవస్థకు చలనశీలత అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న క్యాస్ట్రోల్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ సాంగ్వాన్ మాట్లాడుతూ, "ట్రకింగ్ కమ్యూనిటీ ఎల్లప్పుడూ క్యాస్ట్రోల్ ఇండియాలో అంతర్భాగంగా ఉంది. పరివర్తనాత్మక కార్యక్రమాల ద్వారా వారి భద్రత, జీవనోపాధిని నిర్ధారించడానికి మేం నిరంతరం కృషి చేస్తున్నాం. ఈ కార్యక్రమం ద్వారా డ్రైవర్లకు సాధికారత కల్పించాలని, చలాక్ సే మలాక్ అయ్యేలా వారికి స్ఫూర్తినివ్వాలని మేం కోరుకుంటున్నాం. విజయవాడకు చెందిన డ్రైవర్ల నుంచి అమిత స్పందన రావడం మాకెంతో సంతోషం కలిగించింది. ట్రక్కింగ్ కమ్యూనిటీ కోసం భవిష్యత్ లో ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహించేందుకు ప్రోత్సహించింది అని అన్నారు. "" అని అన్నారు. 'క్యాస్ట్రోల్ సిఆర్బీ టర్బోమ్యాక్స్ ప్రగతి కి పాఠశాల' కార్యక్రమానికి విజయవాడలోని స్థానిక ట్రాన్స్ పోర్టర్లు, ఆలిండియా మోటార్ ట్రాన్స్ పోర్ట్ కాంగ్రెస్ వంటి సంఘాలు మద్దతు ఇచ్చాయి. రెండు రోజుల కార్యక్రమం విజయవంతంగా ముగిసిన తర్వాత, 500కి పైగా ట్రక్ డ్రైవర్లకు పార్టిసిపేషన్ ధ్రువీకరణ పత్రాలు అందించారు.

# నేటి నుంచి రంజాన్ నెల ప్రారంభం



**కఠోర ఉపవాస దీక్షలకు సిద్ధమైన ముస్లీంలు**

**విద్యుత్ దీపాలతో కళకళలాడుతున్న మసీదులు**

**పేదవారికి సహాయం చేయడమే అసలైన రంజాన్**

**చివరి రోజు ఈద్-ఉల్-ఫితర్**



నందిగామ, మార్చి 11, మేజర్ న్యూస్: ఇస్లాంలో రోజా లేదా ఉపవాసం అనేది ప్రతి సంవత్సరం ఒక చాంద్రమాన నెల(రంజాన్) వ్యవధిలో జరిగే విస్తృతమైన ప్రక్రియ. రోజా లేదా ఉపవాసం ఉన్న వ్యక్తి సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు వ్యక్తి తినడు, త్రాగడు లేదా పొగ త్రాగడు. రంజాన్ నెలలో ఒక వ్యక్తి తినడం, త్రాగడం నుండి సంయమనం పాటించడమే కాకుండా సానుకూల భావాలను పెంపొందించడానికి ఉత్కృష్టమైన మానసిక స్థితికి కూడా వస్తాడు. దీనిని సాధించడానికి, ఇతరుల గురించి చేడుగా వినడం, మాట్లాడటం, లేదా ప్రతికూలంగా ఆలోచించడం నుండి తనను తాను నిగ్రహించుకోవాలి. దివ్య ఖురాన్ అవతరించిన నెలగా రంజాన్ నెల పరిగణించబడుతుంది. ప్రవక్త ముహమ్మద్ (స) రంజాన్ మాసంలో మొదటి ద్యోతకం పొందారు.దివ్య ఖురాన్ ఇలా చెబుతోంది:"ఓ విశ్వాసులారా! మీ పూర్వీకులపై ఉపవాసం విధించబడినట్లే మీ పై కూడా విధింపబడినది - తద్వారా మీలో భయభక్తులు జనించే అవకాసం ఉంది." (2:183).

-ఉపవాసం, స్వీయ-శుద్ధి యొక్క విస్తృతమైన ప్రక్రియ కూడా. ఒక నెల వ్యవధిలో ఈ స్వీయ-శుద్ధీకరణ ప్రక్రియను పాటిస్తే దాని ప్రభావం మిగిలిన 11 నెలల వరకు ఉంటుంది, ఆ తర్వాత ఈ ప్రక్రియ పునరావృతమవుతుంది.

**సామాజిక ప్రాముఖ్యత:**
సామాజిక శాస్త్రపరంగా చూస్తే, ఉపవాసం అనేది పేదలపట్ల సంఘీభావాన్ని తెలియజేస్తుంది. దాతృత్వం, పరిసరాలు, ఆతిథ్యం అనే భావనను వ్యక్తపరుస్తుంది. ఉపవాసం శరీరం, ఆత్మను శుద్ధి చేయడంలోపాటు మానవులను ఆదర్శ మానవులుగా మారుస్తుంది.

**దాతృత్వం:** దాతృత్వంలో పేదలకు సహాయం చేయడం కూడా ఉంటుంది. ఈ మాసంలో చిన్నమొత్తమైనా దానం చేస్తే 70 రెట్లు ఎక్కువ పుణ్యఫలం లభిస్తుందని చెబుతారు. ఒక ముస్లిం తన వ్యక్తిగత సంపదను నగదు, వస్తువులు రెండింటినీ లెక్కించి, పేదలు మధ్య పంపిణీకి 2.5% ఏ 'జకాత్'గా తీయాలని ఆదేశం.



ప్రతిఫలంగా దేవుడు తన సంపద, ఆస్తిని కాపాడతాడని ముస్లిములు భావిస్తున్నారు. జకాత్ సామాజిక న్యాయం తీసుకురావడానికి ఎంత అద్భుతమైన పథకం. ధనవంతులు దీనిని పూర్తి చిత్తశుద్ధితో ఆచరిస్తే, నిరుపేదలకు ఆర్థిక సహాయం లభిస్తుంది.

**పొరుగు భావన:** ఇస్లాం లో పొరుగు భావన చాలా ముఖ్యమైనది. ఇది విస్తృత అర్థాలను కలిగి ఉంది. ప్రవక్త(స) ఇలా అన్నారు, "ఒకరు మొత్తం మానవాళితో మర్యాదగా ప్రవర్తించాలి, వారిలో ప్రధానమైనది మీ పొరుగువారు." నిజమైన ముస్లిం ఏ మానవుని ఆకలితో చూడలేడు, అంటే 'ఇఫ్తార్' త్యాగం చేయవలసి వచ్చినప్పటికీ, మరుసటి రోజు ఆహారం తీసుకోకుండా ఉపవాసం కొనసాగించడం. నిజమైన ముస్లిం మానవుడిని బాధలో చూడలేడు. ఇస్లాం ముఖ్యంగా 'రోజా' ఒక వ్యక్తికి మానవ ఆందోళనలు, విలువలను పరిష్కరించడం బోధిస్తుంది.

**ఆతిథ్య భావన:** ఆతిథ్యం గురించిన ప్రవక్త ఇలా అన్నారు: "అతిథి పాదాల చప్పుడు విని సంతోషించే వారి పాపాలను దేవుడు క్షమిస్తాడు". ముస్లింలు దేవుని నుండి క్షమాపణ పొందేందుకు మంచి విషయాలను ఆచరించడానికి ప్రయత్నిస్తారు కాబట్టి, దానిని సాధించడానికి ఉపవాసం కంటే మెరుగైన ప్రేరణ మరొకటి ఉండదు.

**నిజం మాట్లాడే అలవాటును అలవర్చుకోవడం:** రంజాన్ ఉపవాసం యొక్క గొప్ప ప్రయోజనాల్లో ఒకటి ఏమిటంటే, ఉపవాసం ఒక వ్యక్తిలో నిజం మాట్లాడే అలవాటును పెంచుతుందని భావిస్తున్నారు. భగవంతుని సృష్టిలో నీతిమంతుల మార్గము సత్యమార్గము ని అంగీకరించబడింది." ప్రవక్త (స) ఇలా అన్నారు: "వాస్తవమే చెప్పండి, అది ప్రజలకు చేదుగా లేదా అసహ్యంగా ఉండవచ్చు. నిజాయితీ ప్రతి ముస్లిం యొక్క ముఖ్యమైన లక్షణం. ఒక వ్యక్తి ఉపావాసం ఉండి నిజం మాట్లాడి, ఆతిథ్యం, పొరుగువారి భావనను ఆచరించి, దానధర్మాలు చేస్తే, అతను/ఆమె ఆదర్శ మానవుడు (ఇన్సాన్) మాత్రమే కాదు, దేవుని ఆశీర్వాదాలకు రక్షణ కు అర్హులు అవుతారు.



## ఎస్బీఐ లైఫ్ స్పెల్ బీ సీజన్ 13 టైటిల్ విజేత రాయన్ నవీద్ సిద్ధిఖీ

విజయవాడ మేజర్ న్యూస్ : ఎస్బిఐ లైఫ్ స్పెల్ బీ సీజన్ 13, ఛాంపియన్‌గా ముంబైకి చెందిన బాంబే స్కాటిష్ స్కూల్, మహిమ్ లో ఎనిమిదవ తరగతి విద్యార్థి, 13 ఏళ్ల రేయాన్ నవీద్ సిద్ధిఖీ, స్పెల్ మాస్టర్ ఆఫ్ ఇండియా జాతీయ టైటిల్‌ను గెలుచుకున్నాడు. మొదటి రన్నరప్‌గా అదే స్కూల్‌కి చెందిన 8వ తరగతి విద్యార్థి ఆదితా నాగ్ నిలవడంతో పాటుగా గ్రాండ్ ఫినాలేలో ప్రశంసనీయమైన నైపుణ్యాన్ని ప్రదర్శించింది. ప్రముఖ నటి, ఫ్యాషన్ డిజైనర్, టెలివిజన్ ప్రెజెంటర్ మందిరా బేడీ, ఎస్బిఐ లైఫ్ స్పెల్ బీ సీజన్ 13 యొక్క గ్రాండ్ ఫినాలేను ఉత్సాహంగా నిర్వహించి విజేతలను వెల్లడించారు. ప్రతిష్టాత్మకమైన ఎస్బిఐ లైఫ్ స్పెల్ బీ సీజన్ 13 యొక్క నేషనల్ ఛాంపియన్‌కు రూ. ఒక లక్ష బహుమతి లభించింది. దానితో పాటు తల్లిదండ్రులతో కలిసి డిస్నీల్యాండ్, హాంకాంగ్‌కు అన్ని ఖర్చులు చెల్లించిన యాత్ర చేసే అవకాశం కూడా లభించింది.

## 'యే దిల్ మాంగే మోర్' ప్రచారాన్ని యష్‌తో ప్రారంభించిన పెప్సి




విజయవాడ మేజర్ న్యూస్ : శతాబ్దానికి పైగా చరిత్ర కలిగిన పాప్ సంస్కృతికి నివాళిగా, సమకాలీన స్ఫూర్తిని ఆలింగనం చేసుకుంటూ, దాని గొప్ప వారసత్వం నుండి స్ఫూర్తిని పొందుతూ, పెప్సి సాహసోపేతమైన కొత్త ప్రపంచ బ్రాండింగ్‌ను ఆవిష్కరించిందని పెప్సికో ఇండియా సంస్థ పెప్సీ కోలా కేటగిరీ లీడ్ శైలజా జోషి అన్నారు. సమష్టిగా, పెప్సి ఆర్ భారతదేశం లో సూపర్ స్టార్ యష్‌ని కలిగి ఉన్న తన క్లాసిక్ 'యే దిల్ మాంగే మోర్' ప్రచారాన్ని కూడా ప్రారంభిం చిందన్నారు. 'యే దిల్ మాంగే మోర్,' అనేది జీవితంలో మరింత ఎక్కువ కోసం తహతహలాడే వారికి ఒక నివాళి గా అభివర్ణించారు. ఇది ఒక శక్తివంతమైన పిలుపు, యువత తమ అపరిమితమైన సామర్థ్యాన్ని వెలికితీయాలని ఎల్లప్పుడూ మరిన్నింటి కోసం ప్రయత్నించాలని కోరుతుందన్నారు. "యే దిల్ మాంగే మోర్" అనే స్ఫూర్తితో రాకింగ్ స్టార్ యష్ కనిపించగా, యువత తమ అభిరుచులను హృదయపూర్వకంగా స్వీకరించాలని పెప్సీ టివిసి కోరుతుందన్నారు. నూతన పెప్సి ఆర్ ప్రచారం టివిసి సమగ్ర ప్రచారంతో టీవీ, డిజిటల్, అవుట్‌డోర్ సోషల్ మీడియా అంతటా విస్తరించబడుతుందని చెప్పారు.

## అమృతాంజన్ ఎలక్ట్రో ఫ్లష్ షుగర్ వేరియంట్ బ్రాండ్ అంబాసిడర్‌గా రుతురాజ్ గైక్వాడ్



విజయవాడ మేజర్ న్యూస్ : అమృతాంజన్ హెల్త్‌కేర్, ఉత్పత్తి శ్రేణికి సరికొత్త జోడింపును పరిచయం చేసింది. ఎలక్ట్రో ఫ్లష్ తక్కువ చక్కెర వేరియంట్, శక్తి స్థాయిలను తిరిగి నింపడానికి, నిర్జలీకరణాన్ని ఎదుర్కోవడానికి రూపొందించిన ఎలక్ట్రోలైట్ పానీయం. ఈ లాంచ్‌తో పాటు, అమృతాంజన్ ఎలక్ట్రో ఫ్లష్ బ్రాండ్ అంబాసిడర్‌గా భారత క్రికెటర్ రుతురాజ్ గైక్వాడ్‌ను కూడా ప్రకటించారు. ఎలక్ట్రో ఫ్లష్ తక్కువ షుగర్ వేరియంట్‌ను ఆవిష్కరించడం భారత క్రికెట్‌లో ఎమర్జింగ్ స్టార్ రుతురాజ్ గైక్వాడ్‌తో అమృతాంజన్ భాగస్వామ్యంతో సమానంగా ఉంటుంది.

## విద్యుత్ మీటర్లు ఆకస్మిక తనిఖీలు



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ అధికారులు మీటర్లను ఆకస్మిత తనిఖీ చేశారు. జిల్లా విద్యుత్ విజిలెన్స్ అధికారి కె.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఐదు బృందాలుగా విడి పోయి ఈ తనిఖీలు చేశారు. 2,199గృహ, 58 వాణిజ్య సర్వీసులను తనిఖీ చేయగా, వీటిలో 198 సర్వీసులకు చెందిన వారు అక్రమంగా విద్యుత్ వాడుకోవడాన్ని గుర్తించి వారి నుంచి రూ.4,92,000 అపరాధ రుసుము వసూలు చేసినట్టు విజిలెన్స్ అధికారి వెంకటేశ్వర్లు చెప్పారు. ఎవరైనా విద్యుత్ చౌర్యానికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. విద్యుత్ ఫిర్యాదులకు 9493174384, 94931 74285, 83310 14951 చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ఎన్ సుబ్రహ్మ ణ్యేశ్వరరావు, ఏఈ వెంకటేశ్వరరావుతో పాటు పలువురు ఏడీఏలు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ శుభాకాంక్షలు



**గుడివాడ మేజర్ న్యూస్ :** ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని వారికి శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులపాటు నియమ నిష్టలతో కఠిన ఉపవాస వ్ర తం ఆచరించే ఈ పుణ్య పవిత్ర మాసాన్ని ముస్లిం సోదర సోదరీమణులంతా జరుపుకుంటారని, వారికి అల్లా దీవెనలు లభించాలని ఆయన ఆకాంక్షించారు. మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించినది. రంజాన్ మాసంలోనే కావడంతో ముస్లింలు ఈ నెలకు అత్యంత ప్రాముఖ్యతను ఇస్తారని ఎమ్మెల్యే నాని పేర్కొన్నారు. రంజాన్ అంటే ఉపవాస దీక్ష మాత్రమే కాదని, మనిషిలోని చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని ఆయన అన్నారు.

## పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ శుభాకాంక్షలు



**గుడివాడ, మేజర్ న్యూస్ :** గుడివాడ నియోజకవర్గ ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ శుభాకాంక్షలను గుడివాడ టిడిపి ఇంచార్జ్, అభ్యర్థి వెనిగండ్ల రాము తెలియజేశారు. ఆర్థికంగా వెనకబడిన ముస్లింల కోసం రాబోవు టీడీపీ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ముస్లీములు అందరూ పవిత్ర రంజాన్ మాస దీక్షలను అల్లా ఆశీస్సులతో విజయవంతంగా పూర్తి చేసుకోవాలని వెనిగండ్ల రాము తన ఆకాంక్షలను వ్యక్తం చేశారు.

## ఎన్నికల బాండ్లను రద్దు చెయ్యాలి సీపీఐ, సీపీఎం

**గన్నవరం, మార్చి 11, మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఎన్నికల బాండ్ల విధానాన్ని రద్దు చేయాలని సీపీఐకార్యదర్శి పెద్దు వాసుదేవరావు కేంద్రప్రభుత్వాన్ని డిమెండ్ చేశారు. సోమవారం రాయ్ నగర్ ఎస్ బి ఐ కార్యాలయం ఎదుట సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దు వాసుదేవరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఎన్నికబాండ్లు ఏ ఏ పార్టీలకు ఎంత ఎంత వచ్చింది ఎవరు ఎవరు ఎంత ఇచ్చారు అని వివరాలు తెలపమని ఆదేశాలు ఇస్తే కేంద్రం చెప్పకుండా ఎస్ బి ఐ ను ఆరు నెలలు గడువు కోరడం విడ్డురం గా ఉందన్నారు. మతోన్మాద బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలు అవలభిస్తుందని అన్నారు.బిజెపి లో కలసి న టిడిపి జనసేన పార్టీలని ఓడించాలని అన్నారు. కలసి వచ్చే వామపక్ష ప్రజాతంత్రస్వామ్యవాదూలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ముక్కమల ఉమా మహేశ్వరవు మాజీ ఎస్ టియు అధ్యక్షులు పెద్దు వెంకటరత్నం పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్ల పట్టాలు పంపిణీ



**కృత్తివెన్ను మార్చి 11 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కృత్తివెన్ను పంచాయితీలో జగనన్న ఇళ్ళు పట్టాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం పంచాయతీ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ళుపట్టాలను అక్క చెల్లెమ్మలకు వైసీపీ నాయకులు ఈ కార్యక్రమంలో తిరుమాని రమేష్ రాజు, ఎంపీటీసీ విజయలక్ష్మి సచివాలయం కన్వీనర్లు వీరబాబు, వెంకటరత్నం, జయరాజు, ఫిషరిస్ ప్రెసిడెంట్ బస్వాని నాగరాజు,పంచాయతీ పాలకవర్గ సభ్యులు పోతబత్తుల వెంకటరాజు, ఒడుగు ఆంజనేయులు పార్టీ యువ నాయకులు మోకా కిషోర్, కొక్కిలిగడ్డ నాగరాజు,కొప్పాడి రాజేష్.కొప్పాడి తాతీయ్య, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలు అందచేయండి




**చల్లపల్లి మేజర్ న్యూస్ :** బీజేపీ ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలను ఎస్బీఐ తక్షణమే వెల్లడించాలని సీపీఎం నాయకులు వాకా రామచంద్రరావు డిమాండ్ చేశారు. సోమవారం చల్లపల్లిలోని స్టేట్బ్యాంక్ ఎదుట కాంగ్రెస్, వామపక్ష నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుప్రింకోర్టు తీర్పు ప్రకారం ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలు మార్చి 6వ తేదీ నాటికి తెలియచేయాలనీ, కానీ ఎస్బీఐ జూన్ 30వ తేదీలోపు సమాచారం అందించలేమని చెప్పినట్లు తెలిపారు. ఎస్ఐబీ తక్షణమే వివరాలు బయట పెట్టి తన విశ్వసనీయత నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ బీఐ మేనేజర్ కు వినతిపత్రం అందచేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మీర్ రిజ్వాన్, సీపీఎం కార్యదర్శి యద్దనపూడి మధు, ఎండి. కరీముల్లా, కొండేటి భాస్కరరావు, వెనిగళ్ల వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

# పనులను వచ్చే రెండు రోజుల్లోగా పూర్తి చేయాలి



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** వచ్చే మూడు రోజుల్లో ఎన్నికల షెడ్యూలు ప్రకటించే అవకాశం ఉన్నందున వివిధ పథకాల కింద చేపట్టిన పనులను వచ్చే రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, ఆర్డీవో ఎం.వాణి, జెడ్పి సిఇఓ జ్యోతి బసులతో కలసి స్పందన కార్యక్రమం నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల సమస్యలను ఎంతో ఓపిగ్గా ఆలకించి సంబంధిత అధికారులకు సత్వరమే పరిష్కరించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రాబోతోందన్నారు. ఆలోగా ఇప్పటికే మొదలుపెట్టిన పేదలకు ఇంటి పట్టాల పంపిణీ, డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్, భూ హక్కు పత్రాలు, ఆరోగ్యశ్రీ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రెండు రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. అలాగే గ్రామ వార్డు సచివాలయాల భవనాలు, ఆరోగ్య కేంద్రాల భవనాలు, రైతు భరోసా కేంద్రాల భవనాల నిర్మాణ పనులు విద్యుత్ పనులు రెండు రోజుల్లో పూర్తిచేసి సంబంధిత అధికారులకు అప్పగించాలన్నారు. త్వరలో ఎన్నికల పరిశీలకులు, జిల్లాకు రానున్న దృష్ట్యా వెంటనే రహదారులు భవనాల అతిథి గృహం మరమ్మతు పనులు పూర్తి చేసి పరిశీలకులు బస చేసేందుకు సిద్ధం చేయాలన్నారు. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన బాధ్యులైన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్పందన అర్జీలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పర్యటించి సంబంధిత అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ సంబంధంలేని ఎండార్స్మెంట్లు గాని, సమాధానాలు గాని అర్జీదారులకు పంపరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, డిపిఓ నాగేశ్వర్ నాయక్, డిఎస్ఓ పి పార్వతి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, పౌరసరఫరాల సంస్థ డిఎం సతీష్, ఐసిడిఎస్ పిడి సువర్ణ, జిల్లా ఉద్యాన అధికారి జే జ్యోతి, ఏపియెంఐపి పిడి విజయలక్ష్మి, సర్వే భూ రికార్డుల ఏడి వెంకటేశ్వరరావు, డ్వామా పీడీ జివి శివన్నారాయణ, మార్కెటింగ్ ఏడి నిత్యానందం, డిఇఓ తహేర సుల్తానా తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు ఆయన ముఠాకు మంచి చేసిన దాఖలాలే లేవు





**చందర్లపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామన్నపేట గ్రామంలో "గడపగడపకు –మన ప్రభుత్వం కార్యక్రమం"లో భాగంగా గడపగడపకు తిరుగుతూ జగనన్న పాలన అభివృద్ధిలో చేసిన సంక్షేమ పథకాలు గ్రామాలకు అందించిన ప్రతి ఒక్కటి వివరిస్తూ గడపగడపకు దర్శిస్తు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకు.. ఆయన గజదొంగల ముఠాకు.. మంచి చేసిన చరిత్రే లేదు చందర్లపాడు మండలంలోని రామన్నపేట గ్రామంలో "గడపగడపకు –మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం ప్రతి గడపకు వెళ్లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో గతంలో ఏ ప్రభుత్వానికి సాధ్యం కాని విధంగా.. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి విప్లవత్మక ఆలోచనలతో.. గ్రామ సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ, ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటుచేసి ప్రజలకు ఎనలేని సేవలందిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం అందించటం, పాఠశాలలో రూపు రేఖలు మార్చేలా మనబడి నాడు –నేడు కార్యక్రమం ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను వైయస్ జగన్ తీర్చిదిద్దారని కొనియాడారు. అదేవిధంగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను రూపొందించి, సమర్థవంతంగా అమలు చేస్తూ.. నేరుగా మహిళల బ్యాంకు ఖాతాల్లోనే పథకాల డబ్బును జమ చేస్తున్నారని చెప్పారు. ఇటువంటి సంక్షేమ, అభివృద్ధి పాలన దేశంలో ఏ రాష్ట్రంలో లేదని.. ఆ ఘనత సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. జగనన్న పరిపాలన చూసి ప్రజల్లో ఉనికి కోల్పోయిన తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు, ఆయన గజదొంగల ముఠా విష ప్రచారానికి తెరలేపాయని.. వారికి ప్రజలకు మంచి చేసిన చరిత్ర లేదని దుయ్యబట్టారు. చంద్రబాబు ఏ పథకాలు అమలు చేయకపోయినా చంద్రబాబును భుజాన ఎత్తుకొని మోసే ముఠా ఉందని.. ఆయన్ను జాకీలు పెట్టి ఎత్తేందుకు కష్టపడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలకు మంచి చేసిన వారినే ఆదరించి, ఆశీర్వదిస్తారని.. జగనన్నకే ప్రజల మద్దతు ఉంటుందని.. మరోసారి ముఖ్యమంత్రిగా జగనన్న భారీ విజయాన్ని సొంతం చేసుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# అవనిగడ్డలో 1499 మందికి చేయూత చెక్కులు పంపిణీ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** చేయూత పథకం ద్వారా మహిళలు తమ కాళ్లపై తాము ఎదిగేందుకు కృషి చేయాలని శాసనసభ్యులు సింహాద్రి రమేష్బాబు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద సోమవారం నాలుగవ విడత చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సింహాద్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నేరుగా అక్కా, చెల్లెమ్మలకు చేయూత పథకం ద్వారా నేరుగా రూ.18,750 జమ చేస్తున్నట్టు చెప్పారు. అవనిగడ్డ మండలంలో 1499 మందికి రూ.2.81కోట్లు చెక్కులు పంపిణీ చేసినట్టు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సీఎం జగన్మోహన్రెడ్డి ఈ పథకాన్ని గత మూడు సంవత్సరాలుగా అమలు చేస్తున్నారన్నారు. అక్క, చెల్లెమ్మలు తమ కాళ్ళమీద తాము నిలబడేలా చేయూత పథకం తోడ్పాటు నందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్చార్జి కడవకొల్లు నరసింహారావు, ఏఎంసీ ఛైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్లు గొరుముచ్చు ఉమా, దాసరి విజయ్కుమార్, వైఎస్సార్సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు పార్టీ నాయకులు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్లస్థలాల జీఓను అమలు చేయాలి



తెనాలి,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపులో భాగంగా జర్నలిస్టులకు ఇళ్లస్థలాల మంజూరు అంశంపై సోమవారం తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సుధాకిరణ్మయికు ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కనపర్తి రత్నాకర్ నాయకత్వంలో ఫెడరేషన్ సభ్యులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సంద ర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో జర్నలిస్టులకు మూడు సెంట్ల ఇంటిస్థలం కేటాయింపు వెంటనే జరిగేం దుకు వీలైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో కమిటీలు ఇప్పటికే జాబితాలను తయారు చేశారని తరువాత ఫిబ్రవరిలో మరోవారం రోజులు దరఖాస్తుకు అవకాశం కల్పించడం ద్వారా మరికొందరి జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేసే అవకాశం కల్పించారన్నారు. వీలైనంత త్వరగా తుది జాబితాను తయారు చేయాలని వెంటనే ఆ జాబితా విడుదల చేయాలని కోరారు. జాబితాలోని జర్నలిస్టులకు ఆయా మండలాల్లో, జిల్లా కేంద్రంలో ఎంతభూమి అవసరమో అంచనాలు తయారుచేసి అందుబాటులో ఉన్న భూమి వివరాలను సేకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే భూమి అందుబాటు ఉన్న ప్రాంతాల్లో ధర నిర్ణయం జరిగి జర్నలిస్టులు ఎంతమొత్తం, ఎప్ప టిలోగా చెల్లించాలో కమిటీలు నిర్ణయిస్తే అందుకు అనుగుణంగా జర్నలిస్టులు సంసిద్ధులవుతారని ఆర్థికంగా బలహీనస్థితిలో ఉన్నవారు కనుక తగినంత సమయం ఇస్తే బాగుంటుందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన జీఓ అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు ఎస్.ఎస్ జహీర్,బచ్చు సురేష్ బాబు,ఎం.సుబ్బారావు,పి.పున్నయ్య,అంబటి శ్యామ్ సాగర్,బి.చంద్ర మోహన్,సిహెచ్ చంద్ర శేఖర్,యూ షణ్ముఖేశ్వర రావు,జి.ప్రకాశరావు, డి.నాగరాజు,ఎ.సాంబ శివరావు,కరేటి సాంబశివ రావు,సభ్యులు ఉన్నం భూషణం, శ్రీనివాస్, వి.లక్ష్మణరావు, వి.నాయుడు,ఎ.సంజయ్ కుమార్ పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి



తెనాలి, మేజర్ న్యూస్:హోమ్ మంత్రి ఆధ్వర్యంలో మీడియా హై పవర్ కమిటీ వేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కనపర్తి రత్నాకర్ తెలిపారు. జర్నలిస్టులపై పెరుగుతున్న దాడులను అరికట్టాలని డిఎస్పి రమేష్ కు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా కనపర్తి రత్నాకర్ మాట్లాడుతూ ఇటీవల జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. హోమ్ మంత్రి ఆధ్వర్యంలో మీడియా హై పవర్ కమిటీ వేయాలన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టుల ఎస్ఎస్. జహీర్,బచ్చు సురేష్ బాబు, ఎం. సుబ్బారావు,పుట్ల పున్నయ్య, అంబటి శ్యాం సాగర్,బి.చంద్రమోహన్,సిహెచ్ చంద్రశేఖర్, షణ్ముకేశ్వరరావు, జి.ప్రకాశరావు ,డి.నాగరాజు, ఎ. సాంబశివరావు, కరేటి సాంబశివరావు, ఉన్నం భూషణం,శ్రీనివాస్,వి.లక్ష్మణరావు,వి.నాయుడు,ఎ. సంజయ్ పాల్గొన్నారు.

# అమరావతి రైతుల కష్టాలు తీరిపోతాయి - ఎంపీ రఘురామకృష్ణరాజు

తుళ్లూరు మేజర్ న్యూస్ : 1500 రోజులు పైగా అమరావతి కోసం దీక్షలు చేస్తున్న రైతుల కష్టాలు త్వరలోనే తీరిపోతాయని ఎంపీ రఘురామ కృష్ణంరాజు అన్నారు సోమవారం రాజధాని ప్రాంతమైన మండల కేంద్రం తుళ్లూరులోని రైతు దీక్ష శిబిరంలో ఆయన రైతులతో సమావేశమయ్యారు ఈ సందర్భంగా అమరావతి జేఏసీ నేతలు రైతులు ఆయనకు సన్మానం చేశారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ 64 రోజుల తర్వాత అమరావతి రైతులు కష్టాలు తీరిపోతాయని విరోచితంగా పోరాడిన అమరావతి రైతులకు ధన్యవాదాలు తెలిపారు ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం అమరావతి రైతుల చేస్తున్న ఈ మహత్తర యజ్ఞం చరిత్ర పుటల లో నిలిచిపోతుంది అన్నారు ఈ ప్రాంత అభివృద్ధిని నిరంతరం వైసిపి పాలక ప్రభుత్వం అడ్డుకున్న విషయాన్ని గుర్తు చేశారు అడుగడుగునా ఎన్ని





అడ్డంకులు సృష్టించిన అమరావతి రైతుల మొక్కువుని దీక్షతో చేస్తున్న యుద్ధం మరవలేదని అన్నారు 64 రోజుల తర్వాత ఈ ప్రాంత రైతాంగం యొక్క కష్టాలు కడగండ్లు తీరిపోతాయని రఘురామకృష్ణం రాజు జోశ్యం చెప్పారు అమరావతి రైతుల తరపున సృజనా చౌదరి లాంటి పెద్దలు ఎంతోమంది అమరావతి రైతులకు అండగా నిలిచారని గుర్తు చేశారు రానున్న ఎన్నికలలో అమరావతి రైతుల త్యాగఫలం ఫలిస్తుందని తప్పకుండా టిడిపి జనసేన బిజెపి కూటమి విజయం సాధిస్తుందని అన్నారు నాకు ఎన్నో తప్పుడు కేసులు పెట్టి రాష్ట్రానికి రానీయకుండా చేశారని అందువల్లే మిమ్మల్ని కలవలేకపోయినట్లు అమరావతి రైతులతో ప్రోగ్రాం అన్నారు ఈరోజు ఎంతో సంతోషంగా ఉందని అమరావతి రైతుల త్యాగఫలం ఫలిస్తుందని రఘురామా కృష్ణంరాజు రైతులకు తమ సంఘీభావాన్ని ప్రకటించారు ఈ కార్యక్రమంలో పలు టిడిపి జనసేన బిజెపి నేతలు అమరావతి రైతు జేఏసీ మహిళా రైతులు పాల్గొన్నారు

# ఏపిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ నూతన కార్యవర్గం ఎన్నిక



తెనాలి,మేజర్ న్యూస్: అంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తెనాలి నియోజకవర్గ నూతన కార్యవర్గ ఎన్నిక సోమవారం ఉదయం స్థానిక ఎన్జిఓ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కనపర్తి రత్నాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో తెనాలి నియోజకర్గ అధ్యక్షునిగా పుట్ట పున్నయ్య, ఉపాధ్యక్ష్యునిగా ఎ. సాంబ శివరావు, ప్రధాన కార్యదర్శిగా ఎస్ఎస్. జహీర్,కోశాధికారిగా సిహెచ్ చంద్ర శేఖర్, సహాయ కార్యదర్శిగా బి.చంద్రమోహన్ లను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం రెండు సంవత్సరాలు కొనసాగుతుందని రత్నాకర్ చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని, ఫెడరేషన్ అభివృద్ధి కోసం పాటుపడతామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. ఎన్నికను ఫెడరేషన్ నాయకులు యూ.షణ్ముఖేశ్వరరావు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# నమ్మించారు.. మోసగించారు.!



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళగిరి షరాఫ్ బజార్లో స్వర్ణకార సంఘ జిల్లా అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, మంగళగిరి వైసీపీ నాయకులు పారేపల్లి మహేష్. సోమవారం నిరాహార దీక్ష చేపట్టారు. ఇటీవల ఎంపీ విజయసాయిరెడ్డి స్వర్ణకార కార్పొరేషన్ త్వరలో ఏర్పాటు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చి మోసగించారని స్వర్ణకారులు ఆరోపించారు. స్వర్ణకారులపై పోలీసు వేధింపుల విముక్తికై 272 జీవో లో మార్పులు తీసుకు రావాలన్నారు. స్వర్ణకారులకే తాళిబొట్టు తయారు చేసుకునే హక్కు కల్పించాలని టి టి డి బోర్డు ద్వారా తాళిబొట్లు (అమ్మకం) పంపిణీ కార్యక్రమం నిలిపివేయాలని డిమాం డ్ చేశారు. నిరాహారదీక్ష శిబిరాన్ని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్య క్షులు కేసన శంకర్రావు, మంగళగిరి లక్ష్మీనరసింహ స్వర్ణకార సంఘం అధ్యక్షులు జగ్గారపు రాము తదితరులు సందర్శించి మద్దతు పలికారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు జగ్గారపు రాము మాట్లాడుతూ బీసీ బీసీ అంటూ అదే సామాజిక వర్గానికి చెందిన గంజి చిరంజీవిని నమ్మించి మోసగించారని ఆరోపించారు. రెండు సార్లు మీ సామాజిక వర్గానికి చెందిన స్థానికేత రుడికి మీరు సీట్ ఇచ్చినప్పుడు ఏమైంది? అప్పుడు గుర్తుకు రాలేదా బీసీలు. అని ప్రశ్నించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గం లోని బిసి చేతివృత్తుల వారికి బండ్లు పరికరాలు రత్నాలు వెల్డింగ్ మిషన్లు యంత్ర సామాగ్రి అందిస్తున్నారు. స్వర్ణకారులకు కూడా ఉచితంగా పనిముట్లను అందిస్తున్నారన్నారు. స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుకు ఇటీవల జయహో బీసీ సభలో చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. నారా లోకేష్ కే స్వర్ణకారుల సంఘాల మద్దతు. మంగళగిరి అభివృద్ధి మహర్షి ఆర్కే అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. మంగళగిరి పట్టణ పురవీధుల్లో చూస్తే వాస్తవం అర్థం అవుతుంది. గుంతలు తీసి వదిలేశారని విమర్శించారు మంగళగిరి స్వర్ణకారుల సమస్యలు పరిష్కరిస్తామని, స్వర్ణకార భవన్ నిర్మిస్తామని ఆర్కే నమ్మించి మోసగించా రన్నారు. రాబోయే ఎన్నికల్లో నారా లోకేష్ కి స్వర్ణకార సంఘం మద్దతు ఇస్తుందని తెలిపారు. దీక్ష శిబిరాన్ని పలువురు సందర్శించి మద్దతు పలికారు.

# గెలవడం పక్కా.. మెజారిటీ ఎంతన్నదే లెక్క - పెమ్మసాని



గుంటూరు, మేజర్ న్యూస్ : గెలవడం పక్కా.. మెజారిటీ ఎంతన్నదే నా లెక్క.' అని టీడీపీ నాయకులు డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. సోమవారం మేడికొండూరులో జరిగిన రోడ్డు షో లో భాగంగా సిరిపురం గ్రామంలో పెమ్మసాని మాట్లాడారు. స్థానిక టీడీపీ నాయకుల నేతృత్వంలో ఏర్పాటు చేసిన సభలో పెమ్మసానితో పాటు తాడికొండ.నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలు అంటే మందు బాటిళ్లకు అమ్ముడుపోయే మనుషులు కాదని తెలిపారు. చంద్రబాబు తీసుకొచ్చిన 3 యునివర్సిటీల చుట్టూ అద్భుతమైన నగరం నిర్మించాల్సింది పోయి, యునివర్సిటీలకు కరెంట్ కట్ చేసిన వికృత ఘనత ఈ ప్రభుత్వానికే చెల్లుతుందన్నారు. మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లేదని పంటలకు నీళ్లు లేవని ఆయన అన్నారు. రోడ్ షో సాగిందిలా. మేడికొండూరు మం. లోని మేడికొండూరు, కొత్తూరు, జంగంగుంటల పాలెం, సిరిపురం, సరిపూడి, విసిదల గ్రామాల్లో పర్యటనలో పాల్గొన్నారు. సిరిపురం గ్రామ పర్యటనలో భాగంగా ఎడ్లబండిని నడుపుతూ పెమ్మసాని గ్రామంలో పర్యటించారు. అలాగే మార్గం మధ్యలో కొట్లపాడులోని ఓ మిరపతోటలో పనులు చేస్తున్న వ్యవసాయ కూలీలను కలుసుకున్నారు. స్థానిక, కూలీల సమస్యలను ఈ సంధర్భంగా అడిగి తెలుసుకున్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా రత్తమ్మ

గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా సుబ్బ రత్తమ్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవనంద్ ఆమెను అభినందించారు. గ్రంథాలయ సంస్థ అభివృద్ధికి చేయూత ఇవ్వాలని దేవానంద్ కోరారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఆలోచనలకు అనుకూలంగా ఐక్యంగా కలిసి పని చేద్దామని సూచించారు. అనంతరం అరండల్ పేటలోని కార్యాలయంలో రత్తమ్మ లాంచనంగా బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.



# తెదేపా, జనసేన ఫ్లెక్సీలు చించివేత




తెనాలి, మేజర్ న్యూస్: రూరల్ మండలం బుర్రిపాలెం గ్రామంలో తెదేపా, జనసేన పార్టీలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చించివేయడంతో తెదేపా,జనసేన కార్యకర్తలు, నాయకులు సోమవారం రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి గ్రామంలో తెదేపా, జనసేన సంయుక్తంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఫ్లెక్సీలలో ఉన్న తెదేపా గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, తెదేపా, జనసేన తెనాలి ఉమ్మడి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ ఉన్న పోటీలను ఆదివారం సాయంత్రం దుండగులు చించివేశారు. ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన 10 ఫ్లెక్సీలను చించివేయడంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. విషయం తెలుసుకున్న జనసేన, తెదేపా పార్టీల నాయకుల ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో నిర్వహించారు. దాదాపు గంటకు పైగా జరిగిన రాస్తారోకోలో వాహనాలు భారీగా నిలచిపోయాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండలం అధ్యక్షులు దివ్వెల మధుబాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెదేపా, జనసేన ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అసూయతో ఇలాంటి ఘాతుకాలకు పాల్పడ్డారన్నారు. తక్షణమే నిందితులను గుర్తించి ఆదుపులోకి తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెనాలి,కొల్లిపర తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవకాశాలను ఉపయోగించుకోండి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : విదేశాల నుంచి వచ్చిన విద్యార్థులు భారతదేశంలో విస్తృతంగా పర్యటించడంతో పాటు మన దేశ సంప్రదాయాలు, సాంస్కృతిక పద్ధతుల గురించి మరింత తెలుసుకోవడానికి వచ్చే ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య సూచించారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డీన్ ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ ఆఫీస్ ఆధ్వర్యంలో " ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ ఫెస్టివల్" ను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12 దేశాలకి ( బంగ్లాదేశ్, ఘనా, కెన్యా, మడగాస్కర్, నేపాల్, నైజీరియా, సూడాన్, సౌత్ సూడాన్, టోగో, జింబాబ్వే, యూఏఈ, సిరియా) చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అన్ని దేశాల మధ్య ఐక్యత, దేశ సంస్కృతులను పంచుకోవడం, నాలెడ్జ్ షేరింగ్ అనే ఇతివృత్తంతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ సంవత్సరంలో కనీసం 3%--%4 రోజులు స్థానిక స్నేహితులతో ఉంటే వారి ఆతిథ్య దేశం గురించి మరింత అర్థం చేసుకోవడానికి అవకాశం దొరుకుతుందన్నారు. ఆ విధంగా, వారు తమ దేశాలు మరియు భారతదేశం మధ్య బలమైన సంబంధాలను నిర్మించడానికి రాయబారులుగా మారవచ్చునని పేర్కొన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ సార్వత్రిక మానవ విలువల ప్రాముఖ్యతను వివరించారు. దేశాల మధ్య సరిహద్దులు లేకుండా మానవత్వం అభివృద్ధి చెందాలని నొక్కి చెప్పారు. వివిధ దేశాల నుండి వచ్చిన విద్యార్థులు ఒకరి సంస్కృతిని మరొకరు అర్థం చేసుకోవడంతో పాటు తమలో తాము సోదరీ, సోదర భావాలను పెంపొందించుకోవడానికి ప్రత్యేక కృషి చేయాలన్నారు. తమలో తాము బంధుత్వం, సంఘీభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు నిజమైన విశ్వవిఖ్యాతిని పొందగలరన్నారు. అనంతరం వివిధ దేశాల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ రకాల పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్స్లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాలుగో విడత వైయస్సార్ చేయూత చెక్కు పంపిణీ

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల కొత్త పసుపు మార్కెట్ యార్డ్ నందు సోమవారం నాలుగవ విడత వైఎస్ఆర్ చేయూత కార్యక్రమం కింద చెక్కుని మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డి పాల్గొని చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డి, శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు, నియోజక వర్గ సమన్వయకర్త మురుగుడు లావణ్య, మాజీ శాసనసభ్యులు కాండ్రు కమల హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండలంలో నాలుగో విడత వైఎస్ఆర్ చేయూత క్రింద 4,231 మంది లబ్ధిదారులకు ఏడు కోట్ల 93 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లోఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల కోసం అండగా నిలబడేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ చేయూత పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు .45 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల లోపు మహిళలకు తమ శక్తిని బయటికి తీసే విధంగా చిరు వ్యాపారాలు చేసుకుని తమ కుటుంబానికి



అండగా ఉండేందుకు చేయూత ఎంత ఉపయోగపడుతుందన్నారు .గత ప్రభుత్వానికి ప్రస్తుత జగనన్న ప్రభుత్వానికి వ్యత్యాసాన్ని మహిళలు గమనించి, వైయస్ జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలన్నారు. వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా రానున్న ఎన్నికల్లో. మురుగుడు లావణ్యను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ హనుమంతరావు మాట్లాడుతూ చేయూత అంటే చేతి కర్ర లాంటిదని, ఆర్థికంగా ఇబ్బంది పడే వారికి స్వయంగా సంపాదించే విధంగా వైయస్సార్ చేయూత పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనా విధానంలో, సమాజంలోనీ పేదలు ఒక స్థాయికి ఎదిగే విధంగా పరిపాలన అందిస్తున్నారు .సమన్వయ కర్త లావణ్య మాట్లాడుతూ 45 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వయసు కలిగిన మహిళలకు స్వయం ఉపాధి కల్పిం చడమే వైయస్సార్ చేయూత పథకం ఉద్దేశం అన్నారు. ప్రతి తల్లికి బిడ్డగా ప్రతి అక్కకు తమ్ముడిగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు .సంక్షేమ పథకాలు మరింత చేరువుగా అందించేందుకు రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా ఎంపిక చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ,జడ్పిటిసి, అధికారులు ప్రజాప్రతినిధులు వైఎస్సార్ సీపీ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో నారా లోకేష్ గెలుపు అమరావతి అభివృద్ధికి మలుపు

దుగ్గిరాల ,మేజర్ న్యూస్ ..రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడటంతో గుంటూరు జిల్లా లోని మంగళగిరి నియోజకవర్గంలో రాజకీయాలు మంటలు పుట్టిస్తున్నాయి. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం పేరిట సభలు. నిర్వహిస్తూ 175 స్థానాల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కార్యకర్తలు అవ్వ, తాతయ్యలు, అక్క చెల్లెలు సిద్ధంగా ఉన్నారంటూ ఎన్నికల శంఖారావాన్ని గట్టిగా మ్రోగించారు. మరోవైపు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇటీవల జరిగిన జయహో బీసీ మహాసభలో 50వేల పైచిలుకు ఓట్లతో గెలుపు తథ్యమంటూ భారీ బహిరంగ సభలో నారా లోకేష్ నోటి వెంట మాటలు రావడంతో మంగళగిరిలో పార్టీల మధ్య మార్చి మాసంలో . మండుటెండలకు మాటలు ఉత్కంఠత రేపుతున్నాయి. అధికార ప్రతిపక్ష పార్టీలు ఎవరికి వారుగా తమదైన ఎత్తుగడలతో మంగళగిరిని సొంతం చేసుకునేందుకు భారీగా కసరత్తు చేస్తున్నారు .వైసిపి జెండా పార్టీ నుండి ముచ్చటగా మూడోసారి అభ్యర్థులను గెలిపించుకుని హ్యాట్రిక్ సాధించేందుకు వైసిపి. పలు విధాలుగా అభ్యర్థులను మార్పు చేస్తున్నారు. ఒకరిని కాక మరొకరిని మార్చి మూడో పేరును సూచించి బీసీ వర్గం నుండి మహిళను రంగంలోకి దించటంతో, వైసిపిలో అభ్యర్థుల మార్పే నారా లోకేష్ గెలుపు కుమలుపు ఖాయమంటూ. వ్యూహాత్మకంగా తెలుగుదేశం పార్టీ నాయకులు పావులు కదుపుతున్నారు. వైసీపీ శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డి గతంలో రాజీనామా చేయడం ,ఈలోగా గంజి చిరంజీవిని మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్తగా రంగంలోకి దించటంతో మంగళగిరిలో రాజకీయం పూర్తిగా తెలుగుదేశం పార్టీ వైపు గ్రాఫ్ పెరిగింది . గంజి చిరంజీవిని మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్తగా పూర్తిస్థాయిలో నియమించడంతో, గంజి చిరంజీవి మంగళగిరి ప్రజలకు గుడ్ మార్నింగ్ చెబుతూ ఓటర్లకు దగ్గరవుతున్న తరుణంలో గుడ్ నైట్ చెప్పకుండానే రెండు దశాబ్దాలు పాటు రాజకీయ రంగంలో తలపండిన కుటుంబం నుండి బీసీ వర్గమునకు చెందిన మురుగుడు లావణ్యను మంగళగిరి నియోజకవర్గ సమన్వయ కర్తగాను మంగళగిరి నియోజకవర్గము నుండి వైసీపీ పార్టీ పై ఎన్నికల పోటీలో. పోటీ చేసేందుకుగాను వైసిపి పార్టీ అధిష్టానం ప్రకటించడంతో మంగళగిరిలో రాజకీయంగా మార్పులకు చోటుచేసుకుని నారా లోకేష్ గెలుపుకు సంకేతాలు మెండుగా ఏర్పడ్డాయనే. వాదన ప్రతిచోట వినవచ్చింది.



ఈ బ్రేక్ లో నియోజకవర్గం నుండి ప్రతి మండలంలోని ప్రతి గ్రామము నుండి పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరి తెలుగుదేశం పార్టీ జెండాలను కప్పుకోవడంతో నారా లోకేష్ గెలుపు అమరావతి అభివృద్ధికి మలుపు అవుతుందనే బలమైన నమ్మకంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు లక్ష ఓట్లతో గెలిపించుకుంటామ నే ఆలోచన ,నమ్మకంతో అడుగులు వేస్తూ ఆ దిశగా నియోజకవర్గంలో తమ శక్తిమేర కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నారా లోకేష్ గెలుపు ఊహించని విధంగానే ఉంటుందన్న సుదూరపు ఆలోచనలతో వైసిపి పార్టీ అధిష్టానం గుర్తించి ,పార్టీలో నెంబర్ టూ గా వ్యవహరిస్తున్న విజయ్ సాయి రెడ్డిని నియోజకవర్గంలోకి దింపి చక్రం తిప్పి నియోజకవర్గం లోని నాయకులను వైసీపీ కార్యకర్తలను అభిమానులను ఒకే తాటిపైకి తెచ్చి రాజీనామా చేసిన శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డిని పార్టీలోకి ఆహ్వానించి వైసిపి పార్టీని గాడిలో పెట్టారు. వైసిపి పార్టీ నుండి బీసీ వర్గానికి చెందిన మురుగుడు లావణ్యను మంగళగిరి నుండి గెలిపించుకునేందుకు ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాజీ శాసనసభ్యులు కాండ్రు కమల లు భుజాన వేసుకుని అన్ని రకాలగా వనరులను ఉపయోగిసున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను ఓడించేందుకు వైసిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభ్యర్థులను ఒకరి తర్వాత మరొకరిని సూచిస్తూ చివరిగా రాజకీయ కుటుంబం నుండి మురుగుడు లావణ్యను తెరపైకి తెచ్చారు .1999 ,2004లో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన మురుగుడు హనుమంతరావు 2009 ఎన్నికల్లో గెలుపొందిన కాండ్రు కమల కుటుంబం నుండి మురుగుడు లావణ్యను రాజకీయ రంగ ప్రవేశం చేయించి గెలిపించుకునేందుకు. ము రుగుడు హనుమంతరావు కాండ్రు కమల, ఆళ్ళ రామకృష్ణారెడ్డి కృషి చేస్తున్నారు .మంగళగిరి నియోజకవర్గం లో బిసి, రెడ్డి వర్గాలే మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధిలో గెలుపును ప్రభావితం చేస్తున్నట్లు తెలుస్తుంది .2019 ఎన్నికల్లో ఆళ్ళ రామకృష్ణారెడ్డి గెలుపుకు బీసీ ఓటర్లు కీలకం కావడంతో మూడోసారి ముచ్చటగా మంగళగిరి నియోజకవర్గం నుండి బీసీ మహిళా అభ్యర్థిని వైసీపీ పార్టీ మురుగుడు లావణ్య పేరును తెరపైకి తెచ్చి లావణ్య గెలుపుకు సులువుగా ఉంటుందని భావించారు. మంగళగిరిలో నాలుగు దశాబ్దాలు చరిత్రలో మరొక మారు వైసిపి పార్టీ అభ్యర్థి గెలుపొందకుండా, నారా లోకేష్ విజయం పొందేందుకు. గట్టి పట్టుదలతో నియోజకవర్గంలో ముందుకు దూసుకుపోతున్నారు. మంగళగిరి నియోజకవర్గం లో రెండు లక్షల 86 వేల పైచిలుకు ఓటర్లు ఉండగా మంగళగిరి నియోజకవర్గంలో పదివేల పైబడి మహిళలు. పురుషుల కంటే అధికంగా ఉన్నట్లు తెలుస్తుంది .మంగళగిరి అర్బన్ మంగళగిరి రూరల్, తాడేపల్లి అర్బన్, తాడేపల్లి రూరల్ దుగ్గిరాల మండల లోని పురుషులతో పాటు మహిళలు అధికంగా ఉండడంతో బీసీ వర్గం నుండి పోటీలో ఉన్న బిసి మహిళ లావణ్య ,మహిళా ఓటర్ల పైనే ఫోకస్ పెంచారు .ఈ నేపథ్యంలోనే సోమవారం దుగ్గిరాల గ్రామంలోని వైయస్సార్ చేయూత పథకం కింద చెక్కును పంపిణీ కార్యక్రమంలో తొలిసారిగా మురుగుడు లావణ్య పాల్గొని మహిళలకు అభివాదం చేస్తూ పోటీలో నేనున్నానని, నన్ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించడం విశేషం .దేశం పార్టీ నుండి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన పని తాను చేసుకుంటూ అమరావతిని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఓడిన చోట తిరిగి గెలుపొందేందుకు ప్రజలకు పలు ప్రజాప్రయోగ కార్యక్రమాలు చేస్తూ, ప్రజలకు దగ్గరగా ఉంటున్నాడు .జరగబోయే ఎన్నికల్లో నారా లోకేష్ గెలుపొంది అమరావతిని అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి కోరికతో పాటు గట్టి సంకల్పంతో గత ఎన్నికల్లో ఓటమి చెందినప్పటి నుండి నియోజకవర్గ స్థాయిలో ప్రజలకు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, ప్రజల మధ్యనే ఉంటున్నారు .నియోజకవర్గంలో నారా లోకేష్ ను లక్ష ఓట్లతో గెలిపించుకునేందుకు జనసేన టిడిపి వర్గాలు. సైతం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు.

# రాజకీయాల్లో జగన్ రెడ్డి లాంటి వ్యక్తులు ప్రమాదకరం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ప్రజల జీవితాలను , సమాజ అభివృద్ధిని ప్రభావితం చేసే రాజకీయాల్లో వికృతాలోచలను నిలువెల్లా నింపుకున్న జగన్ రెడ్డిలాంటి వ్యక్తులు అత్యంత ప్రమాదకరమని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. సోమవారం శ్రీనివాసరావుతోటలోని అచ్చయ్యడాబా సెంటర్లో వైసీపీ అరాచక శక్తుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ ఇక లాంఛనమే పోస్టర్లను టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు సంయుక్తంగా ఆవిష్కరించారు. సైకో పోవాలి – సంకీర్ణం రావాలి ఉమ్మడి పొత్తు గెలవాలి – వైసీపీ ఊసే లేని రాష్ట్రం కావాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతుందని విమర్శించారు. సామాన్యులు, ఉద్యోగులు, వ్యాపారులు, నిరుద్యోగులు ఎవరూ కూడా ఈ నిరంకుశ పాలనలో స్వతంత్రంగా బ్రతికే అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ దుర్మార్గాలను ఎవరూ ప్రశ్నించినా అక్రమ కేసులు పెట్టి జైలుకి పంపడం ఆనవాయి తీగా మారిందన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టు కొని దుష్పరిపాలన సాగిస్తున్న వైసీపీ అరాచకశ క్తుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవటమే లక్ష్యంగా టీడీపీ, జనసేన, బీజేపీలు ఉమ్మడి పొత్తుకుదుర్చు కున్నాయన్నారు. పది తలల రావణాసురుడిని వధించటానికి శ్రీరాముడు అంతటివాడు ఆంజనే యస్వామి, సుగ్రీవుడు అంగదుడు లాంటి ఎంతోమంది వీరుల సహాయం తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో 151 తలల విషసర్పాలతో అరాచకాలు, దౌర్జన్యాలు, దాష్టీకాలతో ప్రజల జీవితాలను కాల్చు కుతింటున్న జగణాసురుడిని రాజకీయ సంహారం చేయటానికి మూడు ప్రధాన పార్టీలు ఒక్కటిగా జట్టుకట్టాయన్నారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తన అధికారం నిలబెట్టుకోవటానికి ఎంతటి అరాచకాలకైనా, విధ్వంసాలకైనా పాల్పడే అవకాశం ఉందని భయాందోళన వ్యక్తం చేశారు.పోలీసు వ్యవస్థతో పాటూ ప్రజల జీవితాలను ప్రభావితం చేసే అన్ని వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకొని వాటిని రాజ్యాంగ విరుద్ధంగా ఉపయోగించే ప్రమాదమూ లేకపోలేదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మోదీ, చంద్రబాబు , పవన్ కల్యాణ్ లాంటి త్రిమూర్తుల కలయిక మాత్రమే ఈ రాష్ట్ర ప్రజలకు మంచి భవిష్యత్ ను అందిస్తుందని ఆళ్ళ హరి అన్నారు. తమ నాయకులు తీసుకున్న నిర్ణయాల ప్రకారం క్షేత్రస్థాయిలో తాము కలిసి మెలిసి ముందుకు సాగుతామని బీజేపీ నాయకులు రంగా, జనసేన నేత షర్ఫుద్దీన్, టీడీపీ నాయకులు షేక్ నాగూర్ లు ప్రకటించారు. అనంతరం బాణాసంచా కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్, ఉమ్మడి పార్టీల నేతలు గడ్డం రోశయ్య, శ్రావణ కుమారి, జూపూడి దుర్గా భవాని, ఉప్పుతల సాంబయ్య, దూలిపూడి రాంబాబు, ఆదాం, చింతకాయల సాయి, నందూరి స్వామి, గంధం బాబ్జి, పగిడిపోగు రమేష్, కొలసాని బాలకృష్ణ, బీజేపీ రామకృష్ణ, బాలాజీ, కోలా మల్లి, తిరుమలరావు చౌదరి, బియ్యం శ్రీను, అలా కాసులు, చంద్రబాబు, పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఎన్నికల బాండ్ల విధానాన్ని రద్దు చేయాలి

పెదకాకాని మేజర్ న్యూస్: తక్షణమే ఎన్నికల బాండ్లు వివరాలు సమాచారం అందజేయవలసిందిగా సిపిఎం పార్టీ పెదకాకాని మండల కమిటీ కార్యదర్శి నన్నపనేని శివాజీ ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక పెదకాకాని సెంటర్ లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ వద్ద ఎన్నికల బాండ్ల వివరాలు వెంటనే అందజేయాలని కోరుతూ సిపిఎం, ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని, ఆ సమాచారం అందజేయాలని దేశ అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టు ఆదేశించడం జరిగిందని అన్నారు. దేశంలో అత్యున్నతమైన, అతి పెద్ద డిజిటలైజేషన్ కలిగిన, దాదాపు 48 కోట్ల ఖాతాలు కలిగిన ప్రభుత్వ రంగ సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కానీ మాకు జూన్ 30 వరకు గడువు కావాలంటూ దరఖాస్తు చేయటం ఎంత మాత్రం సమంజసం కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఎలాంటి విమర్శలు రాకుండా కాపాడేందుకు sbi ఒక కవచం లా వ్యవహరిస్తుడం సరైనది కాదని అన్నారు. అతి పెద్ద డిజిటలైజేషన్ కలిగిన సంస్థ ఎస్బిఐ అని రాతపూర్వకంగా భద్రపరిచేమని సాకు చూపించి గడువు కోరటం హాస్యాస్పదమని బాండ్లు ఇచ్చిన వారికి పుచ్చుకున్న వారికి మధ్య క్విడ్ ప్రోకో( నీకిది – నాకది) అనే బాగోతం నడిచిందని కొన్నిసార్లు కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరించటానికి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే విధంగా ఈ బాండ్ల ఉన్నాయని సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా బాండ్లను వెంటనే రద్దు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో బి బాబురావు కే సత్యనారాయణయు శివయ్య రాజా రమేష్ కే రాఘవయ్య బి సాంబయ్య ఏ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# బిఎన్ఐ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం




గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: బిఎన్ఐ గుంటూరు వారి అధ్వర్యంలో స్టానిక ఐటిసి వెల్కం హెూటల్లో అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా 80 మంది మహిళా వ్యాపారవేత్తలు కి సన్మాన కార్యక్రమం సోమవారం ఘనంగా జరి గింది. సిగ్నొరైస్ అవార్డు కోసం 200 నామినేష్లలో 82 మహిళా పారిశ్రామి కవేత్తలు ఎంపిక య్యారు. గత 40 నంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా వివిధ వ్యాపారస్థల పరస్పర పురోభివృద్ధి కోసం నిర్వహిస్తున్నా బి ఎన్ ఐ, గత 5 సంవత్సరాల నుండి గుంటూరులో 200 మంది వ్యాపారస్తుల తో 6 చాప్టర్ తో ఉన్న విషయం తెలిసింధే. గుంటూరు బి.ఎన్.ఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శేఖర బాబు, కీర్తి బొల్లినేని అధ్యక్షురాలు వాసవ్య మహిళా మండలి, విజయవాడ, బెంగళూరుకు చెందిన ఎంటర్ ప్రెనీ వర్ అన్నే కుమార్ లు ముఖ్య అతిథిగా హాజర య్యారు. మహిళలు వ్యాపారవేత్తలుగా ఉన్నతికి ఎదగాలని సభలో పలువురు ఆకాంక్షించారు. నక్షత్ర ఈవెంట్స్ ప్రధాన స్పాన్సర్ గా, హరీష్ రవ్వ, కోట బాబురావులు అసోసియేట్స్ కో స్పాన్సర్లుగా వ్యవహరించారు. శ్రావణి, సృజన ఇతర కమిటి సభ్యులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# సజావుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంను జిల్లా ఎస్పీ తుషార్ డూడి నిర్వహించారు. స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్.పి ప్రత్యక్షంగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడారు . వారి సమస్యలను సత్వరం పరిష్కరించవలసినదిగా సంబంధిత పోలీస్ అధికారులకు తగు ఆదేశాలను జారీ చేసారు. ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో వచ్చిన పిర్యాదులలో అదిక కట్నం గురించి, ఆర్థిక సంబంధమైన విషయాలు, మోసా లకు సంబంధించి మొదలైన పిర్యాదు వచ్చాయి అన్నారు. కార్యక్రమంలో క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, మరియు ట్రాఫిక్ డి ఎస్ పి వి.వి. నాయుడు, మరియు యస్ టి యస్ సి డి ఎస్ పి మల్లిఖార్జున రావు, డి సి ఆర్ బి డిఎస్పి శ్రీనివాసరావు తదితరులు ఫిర్యాదులు స్వీకరించారు.

# వివా "ఐబి" విద్యార్థుల పి.వై.పి ఎక్స్పో




పెదకాకాని మేజర్ న్యూస్: వివా ది స్కూల్ నందు ఇంటర్నేషనల్ బాకలారియేట్ పి.వై.పి ( ప్రైమరీ ఇయర్స్ ప్రోగ్రామ్) చివరి సంవత్సరం (5వ తరగతి) విద్యార్థులు వారిలోని అభ్యసించిన అంశాలపై అవగాహన, సృజనాతస్మకత, నైపుణ్యాలను ప్రదర్శించేదుకు ఎర్పాటుచేసిన ప్రైమరీ ఇయర్స్ ప్రోగ్రామ్ ఎక్స్పో ( పి.వై.పి.ఎక్స్) వేదిక ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విద్యాం వ్యార్థులు ఐబి విద్యావిధానం ద్వారా వారు అభ్యసించిన విద్యా, విద్యేతర అంశాలలో ప్రావిణ్యం సాధించిన నైపుణ పుణ్యాలను తల్లిదండ్రులు, ఉపాధ్యయుల సమక్షంలో ప్రదర్శించారు. ఐబి విద్యావిధానంలో భాగంగా వివా దిశ స్కూల్ నందు విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందుకు నిర్వహించు "సెంటర్ స్టేజ్", బాషాప్రావిణ్యం నాయక యకత్వలక్షణాల నాల పెంపుకు నిర్వహించే "మై వాయిస్" నైపుణ్యవృద్ధి కొరకు నిర్వహించు" టాలెంట్ హంట్" "మేళవింపుతో ఎపుతో విద్యార్థులు వారికి అధిక ప్రావిణ్యం గల అంశాలను ప్రదర్శించారు. " మనం ఎవరు " అంటూ ఉపాధ్యాయులు అందిచిన నేపధ్య అంశం పై విద్యార్థులు నేను నాప్రపంచం, అంతర్జాతీయ స్నేహం అంటూ అందించిన వివరణ తల్లిదండ్రులు ఉపాధ్యాయులను ఆకట్టుకుంది. ఇటీవల కాలంలో విద్యార్థులు సందర్శించిన పర్యాటక ప్రాంతాలు, వాటి విశిష్టతను తెలియజేస్తు రాసిన వ్యాసాలు, ఫోటోలు ఈ ప్రదర్శలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని సం సందర్శించిన తల్లిదండ్రుల విద్యార్థుల ప్రగతిని వీక్షించారు. అనంతరం విద్యార్థులను చైర్మన్ వాసిరెడ్డి విద్యాసా వ్యాసాగర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎలి కమాండర్ కె.ఎస్.రా కమాండర్ కె.ఎస్. రావు, ప్రిన్సిపాల్ సి. హెచ్ సరళ. ఐ.బి సమన్వయ కె. మాధవి, ఉపాధ్యాయులు, తల్లి తల్లిదండ్రుల పాల్గొన్నారు.

# శివారు కాలనీలా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



పేకాట మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పెదకాకాని మండల పరిధిలోని శివారు కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటిని పరిష్కరించి వారికి అండదండగా నిలబడతామని పొన్నూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ధూళిపాల నరేంద్ర కుమార్ వారికి హామీ ఇచ్చారు ఆదివారం పెదకాకాని మండలం పెదకాకాని గ్రామం, సుదరయ్య కాలనీ,వెంగళరావు నగర్ కాలనీ, స్వర్ణపురి కాలనీ, %చీ=% కాలనీలో వున్న సమస్యలపై వారి వారి కాలనీలో వున్న ప్రజలతో ముఖాముఖీ సమావేశాని నిర్వహించి క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గం వర్గం జనసేన పార్టీ సమన్వయ కర్త వడ్రణం మార్కొండేయులు మండలంలోని తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భాగవతం భక్తిజ్ఞాన రసకావ్యం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : శ్రీకృష్ణుని లీలలతో కూడిన భాగవ తంలోని దశమస్కంధం భక్తి జ్ఞాన వైరాగ్య కావ్యమని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త మల్లాది కైలాసనాథ్ అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై సోమవారం శ్రీమద్భాగవతములోని దశమ స్కంధంపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. తొలుత ఆలయ అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. మల్లాది కైలాసనాథ్ ప్రవచిస్తూ భాగవతంలో దశమస్కంధమునకు చాలా ప్రాముఖ్యత ఉన్నదనీ, శ్రీకృష్ణభగవానుని దివ్య మంగళ లీలావిలాసాలన్నీ సమగ్రంగా, సర్వాంగ సుందరంగా ఈ దశమస్కంధంలో వర్ణింపబడ్డాయని అన్నారు, ఈ దశమ స్కంధము చక్కగా అధ్యయనం చేయుట ద్వారా పరమాత్మ స్పర్శ మనస్సుకు తగులుతుందన్నారు. తద్వారా మన పాపరాశి ధ్వంసమై మనకు ఉత్తమగతి కలుగుతుందన్నారు.

# నేటి నుంచి మారుతీ దేవాలయ బ్రహ్మోత్సవములు



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : మారతీ దేవాలయ 38వ వార్షిక బ్రహ్మోత్సవములు 12 నుంచి 16 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ తెలిపారు. 12న గణపతి పూజ, శ్రీ సిద్ధి బుద్ధి సమేత విఘ్నేశ్వరస్వామి కళ్యాణం, 13న గౌరీశంకర స్వామికి మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, స్వామి కళ్యాణం, 14న ఆంజనేయ స్వామికి మహన్యాసపూర్వక ఏకదశ రుద్రాభిషేకం, నాగవల్లి దళార్చన, స్వామి కళ్యాణం, 15న సామూహిక కుంకుమ పూజలు, శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రహ్మణేశ్వరస్వామి కళ్యాణం, 16న సామూహిక తులసీ పూజలు, శ్రీవారి కళ్యాణం, యాగ పూర్ణాహుతి, 17న అన్న సంతర్పణ ప్రతిరోజు గోపూజ, కుమారి పూజ, సువాసినీ పూజ, మూల విరాట్‌లకు విశేష అభిషేకాలు, చండీహెూమం, వేద పారాయణ, పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

# ర్నెపూడి సుధాకర్ కార్యాలయాన్ని సందర్శించిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్



గుంటూరు, మేజర్ న్యూస్: దళితుల ఆత్మగౌరవ పోరాట సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గర్నెపూడి సుధాకర్ పై దురుసుగా ప్రవర్తించిన వెస్ట్ ట్రాఫిక్ డిఎస్పి పై విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మారుమూడి విక్టర్ ప్రసాద్. ఉన్నత స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం గుంటూరు లాడ్జి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం వివిధ దళిత ప్రజా సంఘాల నాయకుల తో కలిసిగుంటూరు లోని దళితుల ఆత్మగౌరవ పోరాట సంఘం రాష్ట్ర కార్యాలయాన్ని సందర్శించి సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కిన్ని రోజుల క్రితం గుంటూరు లక్ష్మీపురం లోని దళితుల ఆత్మగౌరవ పోరాట సంఘం ఆఫీసు వద్ద నిలిపిన తన కారును చక్రాలు గాలి తీసిన డీఎస్పీని ఎందుకు గాలి తీస్తున్నావ్ అని అడిగిన తనపై దురుసుగా ప్రవర్తించి దూషించినట్లు ఒక రాష్ట్ర స్థాయి దళిత సంఘానికి వ్యవస్థాపక అధ్యక్షులు గా ఉన్నా సుధాకర్ పై ఈ విధంగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదని దీనిపై జిల్లా స్థాయి అధికారులు పూర్తిస్థాయిలు విచారణ జరిపి డిఎస్పి పై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేటి ఆధునిక జీవన ప్రపంచంలో బాబాసాహెబ్ డాక్టర్ బి అర్.అంబేద్కర్ దయతో బడుగు బలహీన వర్గాలు ప్రజలు ఉన్నత స్థాయికి ఎదిగారని అటువంటి బడుగు బలహీన వర్గాలు ఎదుగుదలను ఓరువలేక కొంతమంది ఈ విధంగా ప్రవర్తించి అవమానించడం సరైన పద్ధతి కాదని సమాజంలో తోటి మానవులుగా అందరూ సమానత్వమే అనీ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలుపరుస్తూ రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగింది రాజ్యాంగబద్ధంగా అందరూ సమానమే అనే ఆలోచనతో ప్రభుత్వ అధికారులు పనిచేయాలి తప్ప కుల మత వర్గ విభేదాలను సృష్టించే విధంగా అధికారులు పనిచేయటం మంచి పద్ధతి కాదని కుల రహిత సమాజ స్థాపన లక్ష్యంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పనిచేశారని బాటలోని భారత రాజ్యాంగాన్ని రచించి రాజ్యాంగబద్ధంగా పరిపాలన సాగించాలన్న మహనీయుని ఆలోచన విధానాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పరిపాలన సాగిస్తుంటే క్రింది స్థాయి అధికారులు ఈ విధంగా పనిచేయటం సమంజసం కాదని దీని ద్వారా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అన్నారు. ఇటువంటి సంఘటన జరగటం చాలా దురదృష్టకరమని దీనిపై ఉన్నత స్థాయి అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ మడి ప్రసాద్ ఆదేశించారు. కార్యక్రమంలో గర్నెపూడి సుధాకర్, మాల ఐక్య సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బండ్లమూడి స్టాలిన్ బాబు, ప్రముఖ దళిత లాయరు వేముల ప్రసాద్, మాల మహానాడు నాయకులు అనిల్, సుధాకర్, మంచాల జోసెఫ్ వివిధ దళిత ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత విద్యాశాఖ అధికారి పై అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం



గుంటూరు,మేజర్ న్యూస్: గుంటూరు ఉప విద్యాశాఖ అధికారిపై వచ్చిన ఆరోపణలు ఖండిస్తూ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు చేసిన పలు ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాలు. గుంటూరు ఉప విద్యాశాఖ అధికారిపై, కొంతమంది అగ్రకుల ప్రధానోపాధ్యాయులు, తమకు లొంగి పని చేయట్లేదని కక్షతో, పలు వార్తాపత్రికల్లో దినపత్రిక ల్లో తప్పుడు అసత్య ఆరోపణలు చేస్తూ, ఆయన ప్రతిష్టకు భంగం కలిగించే రీతిలో ప్రవర్తిస్తున్న వ్యవహారంలో ఈరోజు గుంటూరు పట్నానికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్, మారుమూడి విక్టర్ ప్రసాద్ , బీమ్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు నలుపు నీలాంబరం ఆధ్వర్యంలో, రాయపూడి చిన్నరాజు, బండ్లమూడి స్టాలిన్ బాబు, చిన్నం డివిడి విలియమ్స్, రాయపూడి మరిదాసు, తదితర నాయకులు అసత్య ఆరోపణలు చేస్తూ ఒక అధికారిపై అది దళిత కులానికి సంబంధించిన అధికారిపై పేపర్లో లేనిపోని అభాండాలు వ్రాయించి గోబెల్ ప్రచారం చేసి ఆయనను మానసికంగా వేధిస్తున్నారని... విచారణ వేయించి సమాజంలో ఆయన ప్రతిష్టను దిగజారుస్తున్నారని, ఇది ఎస్సీ ఎస్టీ చట్టం క్రింద అత్యాచారం అవుతుందని, తక్షణమే ఆయనపై ఫిర్యాదు చేసిన అగ్రకుల ప్రధానోపాధ్యాయులపై ఎస్సీ ఎస్టీ చట్టం క్రింద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఫిర్యాదును అందించారు. గుంటూరు రేంజి ఆర్జెడి కొద్దిరోజుల క్రితం 30 మంది ప్రధానోపాధ్యాయులు విచారించగా 99 శాతం ప్రధానోపాధ్యాయులు అందరూ ఉప విద్యాశాఖ అధికారికి అనుకూలంగా సమాధానాలు ఇచ్చి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కూడా రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ దళిత సంఘాల నాయకులు విపుణుకరించారు. కమ్మ సామాజిక వర్గానికి సంబంధించిన ప్రధానోపాధ్యాయులు, తమ మాట వినలేదు అనే ఉద్దేశంతోనే ఆయన బదిలీ చేయించే దురుద్దేశంతో తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని దళిత సంఘాల నాయకులు కమిషన్ చైర్మన్ కి విన్నవించారు. అవినీతికి పాల్పడితే ఆ అధికారి పైన ఏసీబీకి ఫిర్యాదు చేయాలి గాని, తమ చేతిలో ఉన్న ఏలూరు మీడియంలో ఉపయోగించి పత్రికల్లో అబాండాలు వ్రాయిస్తూ ఒక ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన అధికారిపై నిందలు మోపటం సరి కాదని ఆ ప్రధానోపాధ్యాయుల యొక్క వైఖరి మారకుంటే డీఈవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని మీడియాతో దళి సంఘాల నాయకులు అన్నారు

# అంగరంగ వైభవముగా శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల తెప్పోత్సవము



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో శ్రీ మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవముల సోమవారము శ్రీభ్రమరాంబ అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరిదేవిగా భక్తులకు దర్శనము ఇచ్చినారు. ఉదయం గం. 5.00 లకు సుప్రభాతసేవ, మహాహారతులు, గం. 9.00 లకు శ్రీ స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాథ రుద్రాభిషేకములు, శ్రీ భ్రమరాంబ అమ్మవారికి కుంకుమమార్చన పూజలు అర్చకస్వాములు నిర్వహించినారు. శ్రీ మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవములలో భాగముగా సోమవారము ఉదయం గం.10.00లకు పూర్ణాహుతి, వసంతోత్సవము అవభృతోత్సవము జరిగినవి. శ్రీ స్వామి, అమ్మవారులు ఆశ్వవాహనముపై వసంతోత్సవము, త్రిశూల స్నానము తదితర పూజలు జరిగినవి. రాత్రి గం.10.30 లకు ధ్వజావరోహణము పూజలు చేసినారు. మధ్యాహ్నం గం.4.30ల నుండి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల తెప్పోత్సవము ప్రత్యేక పూల అలంకరణతో ఏర్పాటు చేసిన హంస వాహనముపై దేవస్థానము ప్రక్కన గల చెరువునందు అత్యంత వైభోపేతముగా వివిధ శాఖల సహాకారముతో నిర్వహించినారు. తెప్పోత్సవము నందు ఆలయ అర్చకస్వాములు పంచహారతులతో శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక హారతులు సమర్పించినారు. అంబటి మురళీకృష్ణ తెప్పోత్సవ కార్యక్రమమునకు హాజరైనారు. పోలీసు శాఖ, అగ్నిమాపకశాఖ, వివిధ శాఖల అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తెప్పోత్సవము నందు పాల్గోన్నారు. అధిక సంఖ్యలో భక్తులు తెప్పోత్సవము నందు వీక్షించినారు. కోటాలము, కూచిపూడి నృత్యం తదితర సాంస్కృ తిక కార్యక్రమములు ఏర్పాటు చేసినారు. భక్తులకు పులిహెూర, రవ్వకేసరి ప్రసాదములు భక్తులకు పంపిణీ చేసినారు. కార్యక్రమములో ఆలయ ఉపకమీషనరు కార్యనిర్వహణాధికారి దాసర శ్రీరామ వరప్రసాదరావు, పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, పాలకమండలి సభ్యుల తదితరులు ఉన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవం



పొన్నూరు మేజర్ న్యూస్ : మహిళలకు స్వేచ్ఛ సమానత్వం కావాలని పని గంటల తగ్గింపు ఓటు హక్కు కోసం పోరాటం చేయాలని రోజా లగ్జంబర్గ్ నాయకత్వంలో కొపెన్ హాగ్ అనే ప్రాంతంలో 1910లో మొదటి సభలో నిర్ణయించడం జరిగినదని దరిమల ఇంగ్లాండ్ ఫ్రాన్స్ జర్మనీ లాంటి అనేక దేశాలలో శ్రామిక మహిళల హక్కుల కోసం పోరాటాలు చేసి మహిళలకు హక్కులు సాధించి పెట్టారని ఇది అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవం గా ఆవిర్భవించినదని మానవ హక్కుల వేదిక గుంటూరు జిల్లా కన్వీనర్, ప్రముఖ న్యాయవాది శ్రీ జి ఎస్ రాయల్ అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సభకు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా సమితి సభ్యురాలు అంగలకుదురు దుర్గాభవాని అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాయల్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం పేరుతో అన్ని వర్గాల మహిళలు ఉత్సాహంగా మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారని కాని చరిత్ర పుటలు తిరగవేస్తే ఇది అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం అని ఆయన అన్నారు. ఏదిఏమైనా స్త్రీలు అన్ని విభాగాలలో ముందంజలో ఉన్నప్పటికీ వివక్షత కు గురికాక తప్పడం లేదని అనేక చోట్ల మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా మణిపూర్ లో జరిగిన ఘటనలు మన దేశ పరువును తీశాయని ఒక స్త్రీని నగ్నంగా ఊరేగించిన సంఘటన ప్రతి స్త్రీ మనసులో ఆవేదన కలగజేశాయన్నారు. కార్యక్రమానికి ముందు ప్రజానాట్యమండలి కళాకారుడు దేవరకొండ శ్రీనివాస్ బృందం పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో ఎస్కే బేగం, లక్ష్మి, ఆశ ,విజయలక్ష్మి, స్వప్నిసుధ, హసీనా, మున్ని, సునీత చెంచులక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడిని అరెస్ట్



గుంటూరు క్రైమ్, మెజర్ న్యూస్: లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసు కు సంబంధించి ముద్దాయిని సోమవారం పోలీసుల అరెస్ట్ చేశారు. ఫిబ్రవరి 25 అర్ధ రాత్రి ఏలూరు బజారు రెండో లైన్ లో తోట శ్రీను (32) అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. అరెస్టు విరాలను సీఐ దేవప్రభాకర్ సోమవారం విలేకరులకు తెలిపారు. ఒంగోలు నుంచి వలస వచ్చి గుంటూరు నగరంలో కూలిపనులు చేసుకుంటూ శ్రీను లాడ్జిల్లో ఉంటూ జీవనం సాగిస్తూ ఉంటాడు. ఇతను బొమ్మగాని సతీష్ కూలి పని చేసుకుని తెచ్చుకున్న డబ్బులను నిత్యం లాక్కుంటూ ఉంటాడు. శ్రీనుకి మద్యం త్రాగించి బండరాయితో తలమీద మోది హత్య చేసినట్లుగా హంతకుడు బొమ్మగాని సతీష్ ఒప్పుకున్నాడని ఈస్ట్ సబ్ డివిజన్ ఏ.ఎస్.పి నచికెట్ షెల్కే లాలాపేట సిఐ పి.దేవ ప్రభాకర్ లు వెల్లడించారు. హత్య కేసులో ప్రతిభ కనబరిచి ముద్దాయిని అరెస్ట్ చేస్తున్న సీఐ, సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ దూడీ అభినందించారు.